

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

రాజధాని నడిబొడ్డున నిలబడి చెప్తున్నా, అమరావతిని ఇంచుకూడా కదపలేరు. మే 13న లిఖించబోయే చరిత్ర చెప్తున్నా, ఆ రోజున జగనాసుర వధ తథ్యం. జూన్ 4న రాజధాని అమరావతేనన్న సంతోషకర సమాచారం ప్రకటించడం ఖాయం. పుణ్య నదీ జలాలతో శుద్ధి చేయబడిన అమరావతే మన రాజధాని.

-నారా చంద్రబాబు నాయుడు



చంద్రబాబును కలిసిన అమర్నాథ్ గౌడ్ కుటుంబీకులు

10



# చెప్పేవి.. అబద్ధాలు! చేసేవి.. మోసాలు!!

రాజధానిని ముక్కలు చేసిన తిక్కలోడిని తరిమికొట్టండి 2

- ప్రజలపై కక్ష తీర్చుకున్న జగన్
- ఓటు దెబ్బతో ఇంటికి పంపండి
- మే 13న జగనాసుర వధే
- జూన్ 4న రాజధాని అమరావతి ప్రకటన
- కూటమితోనే రాష్ట్రానికి భవిష్యత్
- 'సూపర్' పథకాలతో జగన్‌కు గుబులు
- ప్రత్తిపాడు 'ప్రజాగళం'లో చంద్రబాబు

4

జగన్ చెప్పేవి అబద్ధాలు. చేసేవి మోసాలు. ఎన్నికల ముందు బుగ్గలు నిమిరి ముద్దులు పెట్టిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పిడి గుద్దులు గుద్దాడు. రైతు పరిస్థితి అగమ్యగోచరమైంది. జాబుల్లేక యువత రోడ్డునపడ్డారు. ఉద్యోగస్తులకు జీతాల్లేవు.

పేదలు బతికే పరిస్థితే లేదు. రాష్ట్రంలో అన్ని వర్గాల్లో అశాంతి, అభద్రత, సంక్షోభం నెలకొంది. ప్రజల్లో నెలకొన్న తీవ్రమైన అసంతృప్తి అగ్నిజ్వాలగా మారి ఎన్నికల్లో ఫ్యాన్‌ని ముక్కలు ముక్కలు చేయడం ఖాయం. ప్రజాగళానికి పోటెత్తుతున్న

ఆడబిడ్డల సాక్షిగా.. చంద్రన్నా మా బిడ్డల భవిష్యత్‌కు నువ్వే దిక్కని చెప్తున్న తల్లిదండ్రుల సాక్షిగా.. బాబొస్తే జాబొస్తుందని ఆతృతగా ఎదురుచూస్తున్న యువత సాక్షిగా చెబుతున్నా. కూటమి విజయం తథ్యం. నవ్యాంధ్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం ఖాయం. మే 13న జగనాసుర వధ జరుగుతుంది. జూన్ 4న రాజధాని అమరావతేనన్న ప్రకటనా వస్తుంది. రాష్ట్రంలో ప్రజలు గెలవాలంటే, ఎన్నికలలో కూటమి గెలవాలి. గెలవండి! గెలిపించండి!!

ప్రత్తిపాడు ప్రజాగళంలో చంద్రబాబు పిలుపు



ఎన్నికల ముంగిట మరో..

## కోడికత్తి డ్రామా?

ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి బస్సు యాత్ర నిర్వహిస్తున్న సీఎం జగన్‌కు గాయమైంది. ఎగిరొచ్చిన చిన్న రాయి ఎడమ కన్నుపైన కణత భాగంలో తగలడంతో జగన్‌కు స్వల్ప గాయమైంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రతా సిబ్బంది, పార్టీ నాయకులు, శ్రేణుల రక్షణ కవచంలా ఉన్న సమయంలో.. చిన్న రాయి వచ్చి నేరుగా జగన్‌కే తగలడంపై అనేక కోణాల్లో అనుమానాలు ముసురుతున్నాయి. జగన్‌కు గాయమైందన్న కథనాలు పొక్కడంతో విపక్షనేత చంద్రబాబు ట్విట్టర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఘటనపై నిష్పాక్షిక దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలన్నారు. అయితే జగన్‌కు తగిలిన బెడ్డే.. పక్కనున్న వైసీపీ అభ్యర్థి వెల్లంపల్లికీ తగలడం, 'క్యాట్ బాల్' దాడేనంటూ వైసీపీ క్షణాల్లో రకరకాల నిర్ధారణలు చెయ్యడం, అంతకుముందు సమయం నుంచే విచిత్రంగా అదే ప్రాంతంలో విద్యుత్ అంతరాయం.. ఇవన్నీ అనుమానాలకు తావిస్తున్నాయి. వైసీపీ ఆడుతోన్న మరో కోడికత్తి డ్రామా కావొచ్చన్న చర్చ ప్రజల మధ్య సాగుతోంది. ఎన్నికల తరుణంలో కొత్త డ్రామా పరిణామాలు వైసీపీని ఎలాంటి చిక్కుల్లోకి నెడుతుందో చూడాలి.

3

నవరత్నాలతో

### జగన్ మోసం

చిత్తుగా ఓడించాలని బాలకృష్ణ పిలుపు 13

ఎన్నికల నియమావళిపై అధికార్లకు

### అవగాహన లేదు

చర్యలు కోరుతూ సీఈవోకు తెదేపా ఫిర్యాదు 13

చేనేతలకు జగన్

### చేసిందేమీ లేదు

నిమ్మల కిష్టప్ప విమర్శ 13



## పేదల ద్రోహి జలగన్న...

పేదల్ని ఉద్ధరిస్తానని నమ్మించాడు
సిఎంని చేసిన పేదల్ని ముంచాడు

అమ్మఒడికి 13 వేలు ఇచ్చాడు
నాన్న బుడ్డిలో లక్ష కొట్టేశాడు

డ్రైవర్‌కు 10వేలు ఇచ్చాడు
రేట్లన్నీ పెంచి లక్ష కొట్టేశాడు

పేదల్ని నిరుపేదలుగా చేశాడు
ఏరుదాటి తెప్ప తగలేశాడు

నవమోసాలు కప్పెట్టుకునేందుకు
పేదనంటూ అబద్ధాలాడుతున్నాడు

తన మోసాన్ని ఎదుటోడికి అంటగట్టి
రాక్షసానందం పొందుతున్నాడు!

-గురజాల



## చంద్రబాబు అరెస్టు నా జీవితంలో మర్చిపోలేను

5

నిజం గెలవాలి ముగింపు సభలో భువనేశ్వరి భావోద్వేగం



7

## ఎన్నికలలో గొడవలకు వైసీపీ స్కెచ్

ఎన్ని కుట్రలు పన్నినా కూటమిదే విజయం

మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్



తాడికొండ ప్రజాగళంలో జగన్‌పై నిప్పులు చెరుగుతున్న చంద్రబాబు. సభకు హాజరైన అశేష జనవాహిని

# రాజధానిని ముక్కలు చేసిన తిక్కలోడిని తరిమికొట్టండి!

- మూడు ముక్కలాటకు రాష్ట్రం బలైపోయింది
- విధ్వంసకులను రాష్ట్రం ఉపేక్షించదు..
- మన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.. మన రాజధాని అమరావతి
- రాజధానికి మద్దతిచ్చిన వారికే ఓటని నినదించాలి
- ప్రపంచాన్ని శాశించే స్థాయికి అమరావతిని తీసుకెళ్తా
- తాగు, సాగునీటి కలలు నెరవేరుస్తా
- తొలి సంతకం మెగా డీఎస్సీపైనే..
- ఫస్ట్‌కే ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి తెస్తా
- మన ఆలోచనలు, కష్టం నుంచే సంపద సృష్టి
- 'సూపర్' పథకాలతో పేదరిక నిర్మూలన

## తాడికొండ ప్రజాగళంలో చంద్రబాబు

తాడికొండ (చైతన్యరథం): 'ఇది తాడికొండ కాదు. రాష్ట్ర రాజధాని అమరావతి. దాని నడిబొడ్డున నిలబడి చెబుతున్నా. అమరావతిని ఇంచుకూడా కదపలేరు. మే 13న లిఖించబోయే చరిత్ర కళ్ల ముందు కనిపిస్తోంది. జగన్‌రెడ్డి సింగిల్ డిజిట్ దాటే పరిస్థితి లేదన్న విషయాన్ని ప్రజాగళానికి పోటెత్తిన జనాన్ని చూసి చెప్పొచ్చు' అని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఉద్వేగంతో ప్రకటించారు. మా భూములు తీసుకుని రాజధాని కట్టుకోండి అంటూ 29 వేలమంది రైతులు, 35 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చిన ఘట్టం ప్రపంచంలో ఎక్కడా లేదని చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు. అలాంటి త్యాగధనులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా శనివారం గుంటూరు జిల్లా తాడికొండ సభలో చంద్రబాబు మాట్లాడారు. 'ప్రపంచం మొత్తం అమరావతి వైపు దృష్టిసారించాలని భావించాను. సంపద సృష్టి కేంద్రంగా ఉండాలనుకున్నాను. మన పిల్లలు ఉద్యోగాల కోసం ఎక్కడెక్కడికో పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా చేయాలన్నదే ఆలోచన. ప్రపంచాన్ని శాశించే స్థాయికి అమరావతిని తీసుకెళ్లాలన్న కల.. విధ్వంసక జగన్ కారణంగా చెల్లాచెదురైంది' అని చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఏపీ రాజధాని ఏది? అంటే దిక్కుమొగం పెట్టే పరిస్థితిలో ఉన్నామని, తిక్కలోడి మూడు ముక్కలాటకు రాష్ట్రం బలైపోయిందన్నారు. అలాంటి తిక్కలోడిని తరిమికొట్టడానికి ప్రజలంతా సిద్ధం కావాలన్నారు. 'నా దృష్టిలో రాజధాని అంటే రాష్ట్ర గౌరవం. రాష్ట్ర పొగరు. ప్రజల విజయచిహ్నం. నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.. నా రాజధాని అమరావతి అని సగర్వంగా చెప్పుకోవడం. అలాంటి రాజధానిపై తమాషాలు చేస్తున్న జగన్‌ను క్షమిస్తారా?' అని ప్రశ్నించారు. విశాఖపట్నం, కర్నూలును ఆర్థిక రాజధాని, హార్టీకల్చర్, సీడ్ క్యాపిటల్స్‌గా మార్చి చూపిస్తానన్నారు. 'పట్టుదల, తపన కలిగిన వ్యక్తులంతా కూటమిగా ఏర్పడ్డాం. ఎన్నికల ఫలితాలు వచ్చిన జూన్ 4న సగర్వంగా అమరావతే రాజధాని అని ఉత్సవాలు చేసుకోండి. అదే రోజున జగనాసుర వధ జరుగుతుంది. ప్రజలు గెలవాలి.. జగన్ పోవాలి. జరుగు జగన్ అని ప్రతి ఒక్కరూ నినదించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### రాజధాని లేని రాష్ట్రానికి పెట్టుబడులెలా వస్తాయి?

రాజధాని వచ్చి ఉంటే ఈ ప్రాంత అభివృద్ధి ఎలా ఉండేది? అమరావతి అంటే కులాల సమ్మేళనం. అన్ని కులాలూ బాగుపడేవి. జగన్ అరాచకానికి ప్రజలంతా బాధితులే. పట్టుదల ఉందా లేదా? మీ పొట్టకొట్టిన ఫ్యాన్‌ను చిత్తు చిత్తు చేసి చెత్తకుప్పలో పడేయాలి. రాజధానికి అందరూ కట్టుబడి ఉండాలి. అలా కాని నాయకుల్ని ఇక్కడకు రానీయకుండా బాయ్ కాట్ చేయాలి. అప్పుడే మన భవిష్యత్తు బాగుపడుతుంది. అమరావతిని రాజధానిగా తీర్చిదిద్దే బాధ్యత నేను తీసుకుంటాను. మీరు కూడా అదే ధృడ సంకల్పంతో పని చేయాలి. ఈ నియోజకవర్గంలో పూర్తిగా బాయ్ కాట్ చేసినపుడే రాష్ట్ర భవిష్యత్తుకు పునాది వేసుకున్నట్లు అవుతుంది. తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ కలిసి పోటీ చేస్తున్నాం. ఉమ్మడి పార్లమెంటు సభ్యుడిగా పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా తెనాలి శ్రావణ్‌కుమార్ పోటీ చేస్తున్నారు. వీరిద్దరినీ గెలిపించే బాధ్యత మీకే అప్పగిస్తున్నా. మన పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేస్తున్న పెమ్మసాని ఇక్కడే పుట్టి పెరిగాడు. అమెరికా వెళ్లి కంపెనీ పెట్టి డబ్బు సంపాదించి, ప్రజల కోసం, మాతృభూమికి సేవ చేయాలనే లక్ష్యంతో ఇక్కడకు వచ్చారంటూ, పార్టీలు సమష్టిగా పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### విధ్వంసకుడిని రాష్ట్రం ఉపేక్షించదు

ఇంగితంవున్న ఎవ్వరైనా రూ.10కోట్ల వ్యయంతో చేపట్టిన నిర్మాణాలు పగతో కూల్చేస్తారా? ముఖ్యమంత్రి బాధ్యతలను మంచిపనితో ప్రారంభిస్తారు. కాని విధ్వంసక జగన్ ప్రజావేదిక కూల్చేసి రాక్షసానందం పొందాడు. అప్పుడే అర్థమైంది, అతని పాలన ఎలా ఉండబోతోందో? అధికారంలోకి రాగానే ప్రజావేదిక నిర్మిస్తా. ప్రజా పాలనకు నాంది పలుకుతాం. కౌరవ సభ నుంచి బయటకు వస్తూనే చెప్పా. గెలిచిన తర్వాత గౌరవ సభగా మార్చి అడుగు పెడతానని అన్నారు. బస్సులు, బిర్యానీ, మద్యంలాంటి ప్రలోభాలు చూపిస్తున్నా, జగన్ బస్సు యాత్రకు జనం తుస్సుమంటున్నారని ఎద్దేవా చేశారు. అమరావతే కాదు.. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 30 యేళ్లు వెనక్కిపోయింది. వచ్చే 30 రోజులు ప్రజలంతా స్వచ్ఛందంగా పని చేయండి. కూటమి గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చాటిచెప్పండని బాబు పిలుపునిచ్చారు.

### తాగు, సాగునీటి కలలు నెరవేరుస్తా

సీఎంకి రాష్ట్రంపట్ల బాధ్యతుండాలంటూ, ముఖ్యమంత్రిగా తొలి రోజే ఢిల్లీ వెళ్లి పోలవరం నిర్మాణంలో కీలకమైన ఏడు మండలాలు ఏపీకి ఇవ్వకుంటే ప్రమాణ స్వీకారం చేయనని పట్టుబట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అలా పోలవరం పనులు పరుగులు పెట్టించి 72శాతం పూర్తి చేశామన్నారు. పట్టిసీమ నిర్మించి ఒకే సీజన్లో 140 టీఎంసీలు తరలించి చరిత్ర సృష్టించానన్నారు. తాను మళ్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసి ఉంటే 2020కి పోలవరం పూర్తయ్యేదన్నారు. తాడికొండకూ నీటి సదుపాయం లేదని, వైకుంఠపురం ప్రాజెక్టు పూర్తిచేసి నకరికల్లు నుంచి నాగార్జునసాగర్ కుడి కాల్వకు నీరు వదిలితే.. ఈ ప్రాంతమంతా సస్యశ్యామలమయ్యేదని వివరించారు. మరోవైపు పోలవరం పూర్తి చేసి నదులన్నీ అనుసంధానిస్తే రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరివ్వొచ్చన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరివ్వాలనేది తన కల అని వివరించారు. కానీ, మోసపూరిత జగన్ మాటలు నమ్మి నష్టపోయారన్నారు. 'ప్రజలకు పరిస్థితి అర్థమైంది. తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. జగన్ పనైపోయింది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### తొలి సంతకం మెగా డీఎస్సీపైనే..

తాను అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేస్తానన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటానని, ఉద్యోగం వచ్చేవరకు ప్రతి నెలా రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తానన్నారు. అమరావతిని ఉద్యోగ కల్పనలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు. గతంలో విభజన కష్టాలను సైతం భరించి 43 శాతం పీఆర్సీ ఇచ్చానని గుర్తు చేస్తూ.. జగన్ సర్కారు ఉద్యోగులకు జీతాలివ్వలేని స్థితిలో ఉందన్నారు. పోలీసుల పరిస్థితీ అలాగే ఉందంటూ, ఉద్యోగులందరికీ చెప్తున్నా, సకాలంలో జీతాలిచ్చే రోజులొస్తాయి. పోలీసులకు పనిభారం తగ్గించి, అన్ని సదుపాయాలు కల్పిస్తాను.

స్కూలు భవనాలకు రంగులేస్తే విద్యార్థులకు చదువు వచ్చేస్తుందా? అని జగన్‌ను నిలదీశారు చంద్రబాబు. జగన్ విద్యా వ్యవస్థ మొత్తాన్ని నాశనం చేశాడని దుయ్యబట్టారు.

### పథకాలతో పేదరిక నిర్మూలన

పేదరిక నిర్మూలన ధ్యేయమంటూ, ప్రతి ఆడబిడ్డకీ నెలకు రూ.1500, తల్లికి వందనంతో ప్రతి బిడ్డకు రూ.15 వేలు, ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తూ భవిష్యత్తుకు తోడుగా ఉంటానన్నారు. రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం, ఉచితంగా మంచినీరు, బీసీలక రక్షణ చట్టం, 50 యేళ్లకే పెన్షన్ అమలు చేస్తానన్నారు. ప్రతి నెలా 1న రూ.4000 పింఛను ఇంటి వద్దకు తెచ్చి అందిస్తాను. ఏప్రిల్ నుండే పెంచిన పెన్షన్ అమలు చేస్తామన్నారు. తాడికొండలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని, ఏడాది పూర్తయ్యేలోగా ప్రతి ఇంటికీ తాగునీరిచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. మల్లిఖార్జునస్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు నిర్మిస్తామని, మాల మాదిగ శ్మశాన వాటికకు స్థలం కేటాయిసామని, ఫిరంగిపురం కొండకు ఘాట్ రోడ్డు పనుల్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

### మన ఆలోచనలు, మన కష్టం నుండే సంపద

రాష్ట్రాన్ని బాగు చేయాలంటే తెలుగుదేశం రావాలని, సంక్షోభాలను అవకాశంగా మార్చుకుని వ్యవస్థల్ని బాగు చేసుకుందామని చంద్రబాబు అన్నారు. సంపద ఆలోచనల నుండి, కష్టం నుండి వస్తుంది. మంచి రోడ్లు వేస్తే పరిశ్రమలొస్తాయి. సిటీ కడితే ఉద్యోగాలొస్తాయి. దాంతో ఆర్థిక వ్యవస్థ బాగుపడుతుది. ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. ప్రజల ఆదాయం పెరగాలంటే.. అభివృద్ధి జరగాలని బాబు అన్నారు.

### దేవతల రాజధాని అమరావతి

శాతవాహనుడు ధరణి కోటను రాజధానిగా చేసుకుని పాలించారు. దేవతల రాజధాని అమరావతిగా భావించాను. దేశంలోని అన్ని పవిత్ర దేవస్థానాల నుండి మట్టి, అన్ని పవిత్ర నదుల నుండి జలం తీసుకొచ్చి పునీతం చేశాను. అందుకే జగన్‌రెడ్డి లాంటి వందమంది కాదు వెయ్యిమంది అరాచక శక్తులు వచ్చినా అమరావతిని ఇంచు కూడా కదపలేరు. ఇదీ అమరావతి స్థానబలం. అమరావతి జేఏసీ చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది. ఎన్ని రకాలుగా అవమానించారో చూశాం. అడుగడుగునా అవమానాలు. పోలీసుల హింస. స్టేషన్లో పెట్టి, జైల్లో పెట్టి చేసిన చిత్రవధ కన్నీరు తెప్పించింది. న్యాయస్థానం టు దేవస్థానం అని వెళ్తే.. భోజనాలు కూడా చేయనీయకుండా అడ్డుకున్నారు. అయినా మీరు తల వంచలేదు. అమరావతి కోసం పోరాడిన ప్రతి వీరనారికి రాష్ట్రం రుణపడి ఉంటుంది. మీ పోరాటంతోనే అమరావతి గెలిచింది. నిలిచింది.







ప్రత్తిపాడులో నిర్వహించిన ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే, పొన్నూరు వైసీపీ నేత రావి వెంకటరమణ టీడీపీలో చేరారు. వెంకటరమణకు చంద్రబాబు పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు.

# చెప్పేవి అబద్ధాలు.. చేసేవి మోసాలు!

ప్రజలపై కక్ష తీర్చుకున్న జగన్

ఓటు దెబ్బతో ఇంటికి పంపండి

మే 13న జగనాసుర వధే

జూన్ 4న రాజధాని అమరావతి ప్రకటన

కూటమితోనే రాష్ట్రానికి భవిష్యత్

'సూపర్' పథకాలతో జగన్‌కు గుబులు

## ప్రత్తిపాడు 'ప్రజాగళం'లో చంద్రబాబు

ప్రత్తిపాడు (చైతన్య రథం): జగన్ చెప్పేవి అబద్ధాలు. చేసేవి మోసాలు. ఎన్నికల ముందు బుగ్గలు నిమిరి ముద్దులు పెట్టిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పిడి గుద్దులు గుద్దుతున్నాడని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు మాట్లాడుతూ 'సభలో ఆడబిడ్డలు ఉత్సాహంగా ఉన్నారు. చంద్రన్న నా బిడ్డ భవిష్యత్తు నీదేనని చిన్నారుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రత్తిపాడు ప్రజాగళం సభను చూస్తే కూటమి గెలుపును ఎవరూ అడ్డుకోలేరు' అని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. యువత ఉద్యోగాలు లేక రోడ్డున పడ్డారు. రోజువారి కూలీలకు పనులులేక వలస వెళ్లే పరిస్థితి నెలకొంది. ఉద్యోగస్తులకు సమయానికి జీతాలు రావడం లేదు. పేదలు రాష్ట్రంలో బతికే పరిస్థితి లేదు. రాష్ట్రంలో అన్ని వర్గాల్లో అశాంతి, అభద్రత, సంక్షోభం నెలకొంది. ప్రజల్లో నెలకొన్న తీవ్రమైన అసంతృప్తి అగ్నిజ్వాలగా మారి ఎన్నికల్లో తిరగని ఫ్యాన్‌ని చిత్తుచిత్తుగా ముక్కలు చేసి చెత్తబుట్టలో పడేసేందుకు సిద్ధమా? అని ప్రజలను ప్రశ్నించారు.

**ప్రజలపై కక్ష తీర్చుకోవడానికే..**

ప్రజావేదికను కూల్చినప్పుడే ముఖ్యమంత్రి సైకో అని చెప్పా. ప్రజలపై కక్ష తీర్చుకోవడానికే జగన్ సీఎం అయ్యాడు. రాష్ట్ర భవితను తీర్చిదిద్దే నిర్మాణాలు ప్రారంభించి టీడీపీ ప్రభుత్వం పాలన ప్రారంభిస్తే, ప్రజావేదికను కుప్పకూల్చి విధ్వంసంతో పాలన ప్రారంభించిన వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. అధికారంలోకి రాగానే ప్రజావేదికను నిర్మిస్తానని, విధ్వంసమైన రాష్ట్రానికి పూర్వ వైభవం తెస్తానన్నారు. అధికారమంటే దోపిడీ, పెత్తనం కాదని, అదొక బాధ్యతన్నారు. మీ జీవితాల్లో వెలుగు తీసుకొచ్చేది సీఎం పదవి. హైదరాబాద్ ప్రపంచస్థాయిలో అభివృద్ధి చెందిందంటే టీడీపీ ఘనతేనని, ఐటీ అభివృద్ధికి కృషి చేసి ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. అమరావతి నిర్మాణమైతే ప్రత్తిపాడు అందులో భాగమయ్యేదని, యువతకు ఉద్యోగాలు వచ్చేవన్నారు. అలాగే, అమరావతి చుట్టూ తెనాలి, హనుమాన్‌జంక్షన్, సత్తెనపల్లిని కలుపుతూ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టి రాజధానిలో భాగస్వాములయ్యేలా చేసేవాళ్లమని, భూములకు భారీగా రేట్లు పెరిగేవని చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వచ్చిన జగన్ అమరావతిని సర్వనాశనం చేసి, నాలుగు నుంచి ఐదు లక్షల కోట్లు నష్టపర్చిన దుర్మార్గుడు జగన్ అని దుయ్యబట్టారు. మే13న జగనాసుర వధ జరిగి రాష్ట్రానికి మేలు జరుగుతుందని, అందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. జూన్ 4న అమరావతే మన రాజధాని అని ప్రకటిస్తానని, విశాఖపట్నాన్ని ఆర్థిక రాజధానిగా, కర్నూలును హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే బాధ్యత నాదని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**జగన్ ఏలుబడిలో బాదుడే బాదుడు**

జె.టాక్స్‌లతో రాష్ట్ర ప్రజలను జగన్ దారుణంగా దోచుకున్నాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరలు పెంచి నాసిరకం మద్యంతో పేదలను దోచుకోవడమే కాదు, వాళ్ల ప్రాణాలు తీసిన దుర్మార్గుడు జగన్ అన్నారు. తన పాలనలో ఉచితంగా ఇసుక అందిస్తే, ఇసుక ధరలు పెంచి దోచుకోవడమే కాదు, భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేశాడని దుయ్యబట్టారు. సిమెంట్, స్టీల్, ఇసుక ధరలు పెంచి భవన నిర్మాణ రంగాన్ని కుదేలు చేశాడన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు, విద్యుత్ ఛార్జీలు, నిత్యావసరాల ధరలు పెరిగి పేదలు నిరుపేదలైన పరిస్థితి జగన్ అసమర్థ పాలనవల్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త చట్టాలు తెచ్చి ఆస్తులను సైతం దోచుకునేందుకు కుట్రలు పన్నాడని, ఇలాంటి దుర్మార్గుడిని ఉపేక్షిస్తే రాష్ట్రానికి మరింత ప్రమాదమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరలను అదుపు చేస్తామని, అన్ని వర్గాల ప్రజల హక్కులు, ఆస్తుల రక్షణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**జెండాలు వేరైనా అజెండా ఒక్కటే**

కూటమి పార్టీల జెండాలు వేరైనా అజెండా ఒక్కటేనని, అభివృద్ధి- సంక్షేమం -ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే పొత్తులు కుదుర్చుకున్నట్టు చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం జరగాలన్నా, రాష్ట్ర పునర్నిర్మాణం సాగాలన్నా సైకో జగన్‌ను ప్రభుత్వం పోవాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. ప్రజలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతోనే నేను కష్టాల్లో ఉన్నప్పుడు సంఘీభావం తెలిపాడు పవన్ కల్యాణ్. రాష్ట్ర భవిష్యత్ కోసం ఓట్లు చీలకుండా త్యాగాలు చేద్దామని చెప్పిన వ్యక్తి పవన్ కల్యాణ్. కేంద్రంలో మరోసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాబోతోంది. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని, అందరి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొనే పొత్తులతో వస్తున్నామని, ఎన్డీయే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. పొత్తులో భాగంగా సీట్లు దక్కని నేతలు కూటమి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**సంక్షేమానికి నాంది పలికింది టీడీపీనే..**

ప్రజా సంక్షేమానికి నాంది పలికింది తెలుగుదేశం ప్రభుత్వమేనని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన రికార్డు టీడీపీదేనన్నారు. పేదల కడుపు నింపే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లను నెలకొల్పితే, వాటినీ రద్దు చేసిన సైకో జగన్‌రెడ్డి అని దుమ్మెత్తిపోశారు. మైనారిటీల సంక్షేమానికి టీడీపీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి, జగన్ సర్కారు ముస్లింలకు తీరని అన్యాయమే చేసిందన్నారు. మైనార్టీల హక్కులు కాపాడే బాధ్యత టీడీపీదేనని, ఉర్దూను రెండో భాషగా గుర్తించడమే కాదు, హజ్ హౌజ్‌లు, షాదీఖానాలు, ఉర్దూ వర్శిటీలు నెలకొల్పడమే కాదు, మసీదుల మరమ్మతులకూ నిధులు విడుదల చేశామన్నారు. కూటమి ప్రభుత్వంలో ముస్లిం రక్షణ, భవిష్యత్ అభ్యున్నతికి బాధ్యత తీసుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే, బీసీ వర్గాలనూ జగన్ సర్కారు దారుణంగా దగా చేసిందన్నారు. బీసీల అభ్యున్నతికి డిక్లరేషన్ ప్రకటించామని, ఏటా 30 వేల కోట్లు వెచ్చించి బీసీలను ఆదుకునే బాధ్యత ఎన్డీయే తీసుకుంటుందని బాబు హామీ ఇచ్చారు. బీసీలకు 50ఏళ్లకే పింఛన్లు ఇస్తామని, రాష్ట్రంలో అన్ని వర్గాల ఆదాయం, సంపద పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**జగన్ సామాజిక న్యాయం బూటకం**

రాష్ట్రాన్ని జగన్ సహా ఐదుగురు రెడ్లు దోచుకుతింటున్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను మోసగిస్తున్నారని బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం చేసేందుకు నిర్ణయించాం. ఇందుకు కేంద్రం సైతం అంగీకరించింది. ఎన్డీఏ ప్రభుత్వంలో మాదిగలు, మాలలు, రెల్లి అన్ని కులాలకు సమన్యాయం జరుగుంతుందని హామీ ఇస్తున్నా. జగన్ రెడ్డి దమ్ముంటే సామాజిక న్యాయంపై హామీ ఇవ్వాలని సవాల్ చేస్తున్నా. నేతిబీరలో నెయ్యి ఎంతో వైసీపీ ప్రభుత్వంలో సామాజిక న్యాయం సైతం అంతేనని ఎద్దేవా చేశారు.

**'సూపర్' పథకాలతో జగన్‌కు గుబులు**

టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్‌తో జగన్‌రెడ్డికి గుండె ఆగే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. నవరత్నాలు నవ మోసాలన్న సంగతి ప్రజలకు అర్థమైందని, టీడీపీ ప్రకటించిన ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఉచిత వంట గ్యాస్, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, అన్నదాత సుఖీభవ, నాలుగువేల పింఛన్, వికలాంగులకు 6వేల పింఛన్ పథకాలు చూసి జగన్ గుండెల్లో గుబులు మొదలైందన్నారు. జగన్ ఉద్యోగం కోసం తొందరపడి వాలంటీర్లు రాజీనామాలు చేయొద్దని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటీర్ల జీతం రూ.10వేల చేస్తామన్నారు. అర్హులైన వాలంటీర్ల ఆదాయం పెంపు మార్గాలు చూపిస్తామని, రాజీనామాలు చేస్తే నష్టపోతారని చంద్రబాబు హితవు పలికారు. అలాగే, కూటమి ప్రభుత్వంలో యువతకు మెరుగైన అవకాశాలు కల్పిస్తామన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, మెగా డీఎస్సీపై తొలి సంతకం, జాబ్ క్యాలెండర్‌తో ఏటా నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదన్నారు. అమరావతి, ప్రత్తిపాడుకు ఐటీ ఇండస్ట్రీస్ తెస్తామని, అమరావతి ప్రాంతంలో ఐటీ కారిడార్ నిర్మించే బాధ్యత తీసుకుంటామన్నారు. నైపుణ్య కేంద్రాలతో యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ముప్పై రోజులు కష్టపడి ఎన్డీఏ కూటమిని గెలిపించే బాధ్యత యువత తీసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

**గుంటూరు ఛానెల్ పొడిగిస్తాం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే., గుంటూరు ఛానల్ పొడిగిస్తామని, నల్లమడ ముంపు నివారణకు డ్రైనేజీ నిర్మాణం చేపడతామని, గుంటూరు రూరల్ మండలంలో విలీన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వట్టిచెరుకూరు మండలం కుర్నూతల నుంచి పెదనందిపాడు వరకు మిగిలిపోయిన నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ చేపట్టి పూర్తిచేస్తామన్నారు. అప్పాపురం ఛానల్ ద్వారా తాగునీరు ప్రాజెక్ట్ పునరుద్ధరించి.. పెదనందిపాడు, కొమ్మూరు, గార్లపాడు, కాకుమాను, కొండపాటూరు, పెద్దవారిపాలెం, అప్పాపురం గ్రామాలకి మంచినీళ్లిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**కూటమి అభ్యర్థులను గెలిపించండి**

గుంటూరు జిల్లా కలెక్టర్‌గా పని చేసిన రామాంజనేయులునే ప్రతిపాడు అభ్యర్థిగా పెట్టాం. నీతి నిజాయితీతో పనిచేయుడం, పదిమందిని మెప్పించే చొరవ ఉన్న వ్యక్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని బాబు కోరారు. ప్రజాసేవతో ప్రజల్లోకి వెళ్లాలన్న విజన్‌తో ముందుకొచ్చిన పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఎంపీగా పెట్టాం. వైసీపీ ఎంపీ కిలారు రోశయ్య రోడ్లలో మట్టిని దొంగిలించే దొంగ. గ్రావెల్ దోపిడీతో వేలకోట్లు దోచుకున్నాడు. వైసీపీ అభ్యర్థికి డిపాజిట్ దక్కకుండా చేసి పెమ్మసానిని భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# చంద్రబాబు అరెస్టును నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను

## - నిజం గెలవాలి ముగింపు సభలో భువనేశ్వరి భావోద్వేగం

- ప్రజల కోసం బతికే నాయకుడిని అక్రమంగా జైల్లో నిర్బంధించారు
- రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు నిద్రలేని రాత్రులు గడిపారు
- చంద్రబాబు అరెస్టుతో మనోవేదనతో బిడ్డల్లాంటి కార్యకర్తలు ప్రాణాలు వదిలారు
- కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవాలనే నిజం గెలవాలి కార్యక్రమం చేపట్టా
- ప్రజాసమస్యలు చర్చించే అసెంబ్లీలో నన్ను అనరాని మాటలన్నారు
- నాన్న ఇచ్చిన ధైర్యంతోనే అవమానాన్ని తట్టుకోగలిగా
- సంక్షేమ పథకాల మాటున పేదల పొట్టకొట్టి వైసీపీ జేబులు నింపుకుంది
- నెలరోజుల్లో కురుక్షేత్ర యుద్ధాన్ని ఎదుర్కోబోతున్నాం...ఇందులో ఓటే మన ఆయుధం
- మూడు పార్టీల జెండాలు వేరైనా....ప్రజా ప్రభుత్వ స్థాపనే అజెండా





తిరువూరు(చైతన్యరథం): చంద్రబాబుకు నా కృతజ్ఞతలు...నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించాలనే నాకు బాధ్యతను అప్పగించారు. నా జీవితంలో ఎప్పుడూ మర్చిలోనిది 2023 సెప్టెంబర్ 9వ తేదీ. చంద్రబాబు నంద్యాలలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన సమయంలో అర్థరాత్రి పోలీసులు వెళ్లి అరెస్టు చేశారు. సెప్టెంబర్ 10న మా పెళ్లిరోజు...అంతకు ముందురోజు తెల్లవారుజామున 3 గంటలకు లోకేష్ ఫోన్ చేసి నాన్నను అరెస్టు చేశారని చెప్పినప్పుడు ఒక నిమిషం పాటు నాకు ఏమీ అర్థం కాలేదు. చంద్రబాబు అరెస్టుతో కుటుంబంలోని నలుగురం నాలుగు దిక్కులకు వెళ్లిపోయాం. అరెస్టు చేశాక 53రోజులు ఎలా గడిపామో మాకే తెలియదు. నా భర్తను కోర్టులో కలిసేందుకు వద్దకు వెళ్లినప్పుడు చోటు చేసుకున్న ఘటనను నేను ఇప్పటికీ మర్చిపోలేను. నా భర్త ప్రజల కోసం బతికారు...యావత్ దేశంలో గొప్ప పేరు తెచ్చుకున్నారు. మచ్చలేని చంద్రుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని, చుట్టూ ఆరుగురు పోలీసులు కాపలా ఉండడాన్ని చూసి నేను తట్టుకోలేకపోయాను. ఆయన అరెస్టుతో కలతచెంది చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించాలని చెప్పారు. ఇచ్చిన బాధ్యతను ఎలా నిర్వర్తించాలో నాకు అర్థం కాలేదు. ఎందుకంటే నేను ఏనాడూ ప్రజల్లోకి రాలేదు...ప్రజల మధ్య ఎక్కడా మాట్లాడలేదు.ఇలాంటి పరిస్థితుల్లో నా కోడలు నాకు ఓ కూతురులా బాసటగా నిలిచింది. అరెస్టు సమయంలో మేము రాజమండ్రి వెళ్లిన సమయంలో అక్కడి ప్రజలు, కార్యకర్తలు అండగా నిలిచిన తీరు తాను ఎప్పుడు మర్చిపోలేనని భువనేశ్వరి అన్నారు.

### ఏనాడూ తప్పు చేయలేదు

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి లక్షలాది యువతకు ఉద్యోగాలు కల్పిస్తే ఈ ప్రభుత్వం దాన్ని అక్రమం అంటూ అరెస్టు చేయించింది. స్కిల్ కేసులో నేటికీ చంద్రబాబు తప్పు చేశారని నిరూపించలేకపోయారు. చంద్రబాబు నిజాయితీ ఇక్కడే అర్థమవుతోంది. చంద్రబాబు, ఆయన కుటుంబం ఏనాడూ తప్పు చేయలేదు...చేయదు. మీ బిడ్డలు రేపు ఆయన్ను చూస్తారో లేదో నాకు తెలియదు కానీ...తను చేసిన అభివృద్ధి పనులు చూస్తే ఆయన గుర్తు రావాలని చంద్రబాబు అంటారు. పోలవరం శాశ్వతం, అమరావతి శాశ్వతం, రాయలసీమకు నీళ్లు శాశ్వతం, పట్టిసీమ, కియా మోటార్స్, హైటెక్ సిటీ, జినోమ్ వ్యాలీ లాంటి సంస్థలు శాశ్వతం అని చెప్తుంటారు. ఆయన అరెస్టు అయిన సమయంలో ఏపీ, తెలంగాణ ప్రజలు, యావత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు చంద్రబాబుకు మద్దతుగా రోడ్డెక్కారు. దీనికి కారణం చంద్రబాబు చేసిన అభివృద్ధి వల్ల వారు పొందిన లబ్ధి...ఉద్యోగ, ఉపాధి అవకాశాలు. ఎప్పుడూ గడప దాటని మహిళలు..చంద్రబాబు అరెస్టు సమయంలో రోడ్డు మీదకు వచ్చి పోరాడారు. దీనికి గల కారణం చంద్రబాబు వల్ల భావితరాలకు కలిగే ప్రయోజనం. అరెస్టును నిరసిస్తూ మహిళలు అనేక కార్యక్రమాలు నిర్వహించారు..మహిళలనూ పోలీసులు అనేక ఇబ్బందులు పెట్టారు. అయినా ఎక్కడా వెనక్కి తగ్గలేదని భువనేశ్వరి అన్నారు.

### పేదల పొట్టకొట్టారు

ఎన్టీఆర్ పౌరుషం, పట్టుదల, ధైర్యం నాలో ఉన్నాయి... నేడు మేము ఇలా ముందుకు వెళు తున్నామంటే ఎన్టీఆర్ లోని క్రమశిక్షణే దానికి కారణం. లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తానని చెప్పిన సమయంలో నేను చాలా ఆందోళన చెందాను...కానీ లోకేష్ నాకు ధైర్యం చెప్పాడు..ఆ సమయంలో నాకు దేశ సైనికులు గుర్తుకొచ్చారు. ఎన్టీఆర్, చంద్రబాబు స్ఫూర్తితో నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేశారు. 226 రోజులు, 3,132 కిలోమీటర్లు నారా లోకేష్ నడిచాడు...రాష్ట్ర ప్రజల కోసం లోకేష్ పాదయాత్ర చేశాడు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి కోసం స్థాపించారు. ఎన్టీఆర్ సిద్ధాంతాలకు అనుగుణంగా చంద్రబాబు కూడా పార్టీని ముందుకు నడిపారు. ఎన్టీఆర్ ఆశయాల్లో భాగంగా 306 అన్న క్యాంటీన్లు పెట్టారు. వాటిల్లో రోజుకు 2.25 లక్షల మంది భోజనం చేశారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాక అందులో 7.5కోట్ల మంది భోజనం చేశారు. ఇలాంటి అన్న క్యాంటీన్లను వైసీపీ రాక్షసులు మూసేసి పేదవారి పొట్ట కొట్టారు. అయినప్పటికీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు సొంత ఖర్చులతో అన్న క్యాంటీన్లు నడుపుతున్నారని భువనేశ్వరి కొనియాడారు.

### చంద్రబాబు అంటేనే ముందుచూపు

నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించిన సమయంలో అనేక వర్గాల ప్రజలను నేను కలిశాను. ఆ సమయంలో ఆయా వర్గాల ప్రజలు చంద్రబాబు చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాల గురించి చెప్తుంటే నేను చాలా ఆశ్చర్యపోయేదాన్ని. చంద్రబాబు అమలు చేసిన పథకాల జాబితాను నేను తీసుకుని చూసిన సమయంలో నేను మీలో ఒక మహిళగా ఎంతో ఆనందం వ్యక్తం చేశాను. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని, ముందు చూపుతో చంద్రబాబు అమలు చేసిన పథకాలు గతంలో ఎవరూ అమలు చేయలేదు. వైసీపీ నాయకులు 2019లో ఓట్ల కోసం ప్రజలకు అనేక హామీలు ఇచ్చారు...ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు. సంక్షేమ పథకాల చాటున వైసీపీ నేతలు పేదవారి పొట్టకొట్టి వారి జేబులు నింపుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విజన్ 2020ను తెచ్చారు. నేడు ఆ 2020 విజన్ అనేక మందికి ఉద్యోగాలు కల్పించింది. విజన్ 2020 ద్వారా వచ్చిన కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్న ఐటీ ఉద్యోగులు చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో రోడ్డు మీదకు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ విషయంలో తాను చాలా గర్వపడ్డానని భువనేశ్వరి అన్నారు.

### ప్రపంచంలో ఎవరికీ దక్కని గౌరవం

రాష్ట్ర విభజన సమయంలో ఏపీని కట్టుబట్టలతో రోడ్డుమీద పడేస్తే...ఆ పరిస్థితుల్లో చంద్రబాబు బస్సులోనే ఉంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. హుద్ హుద్ తుఫాను వచ్చిన సమయంలో చంద్రబాబు రాత్రింబవళ్లు పనిచేసి విశాఖకు తిరిగి సుందరమైన రూపాన్ని తీసుకొచ్చారు. ప్రపంచంలో ఏ నాయకుడికీ దక్కని గౌరవాన్ని అమరావతి రైతులు ఇచ్చారు. చంద్రబాబును నమ్మి 33వేల ఎకరాల భూమిని రాజధాని కోసం ఇచ్చారు. రాజధానికి భూములిచ్చిన రైతులను ఉద్యమంలో పాల్గొన్నందుకు వైసీపీ నాయకులు ఇబ్బందులు పెట్టారు. అమరావతి ఉద్యమంలో పాల్గొన్న ఓ గర్భిణిని పోలీసు బూటు కాలితో తన్నడం వల్ల ఆ గర్భిణి కడుపులోని బిడ్డ చనిపోయింది. అమరావతి మహిళలపై అక్రమంగా హత్యాయత్నం కేసులు పెట్టినా వెనక్కి తగ్గలేదు. వైసీపీ ప్రభుత్వానికి...వైసీపీ నాయకులకు మహిళలను గౌరవించడం తెలియదని భువనేశ్వరి దుయ్యబట్టారు.

### రాష్ట్రం కోసమే చంద్రబాబు తపన

వైసీపీ పరిపాలన కూల్చివేతలతో మొదలైంది... ప్రజావేదికను కూల్చడంతో వైసీపీ ప్రభుత్వం తన పాలనను ప్రారంభించింది. వైసీపీ నాయకులు దేన్నీ వదలకుండా ధ్వంసం చేస్తున్నారు. పోలవరాన్ని చంద్రబాబు 72శాతం పూర్తిచేస్తే...దాన్ని వైసీపీ పాలనలో ధ్వంసం చేస్తున్నారు. నేటికీ ఒక్కశాతం పని కూడా వైసీపీ ప్రభుత్వం చేయలేకపోయింది. 2019లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యి ఉంటే రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేది. రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలబెట్టేందుకు చంద్రబాబు ఎన్నో నిద్రలేని రాత్రులను గడిపారు. చంద్రబాబు ఏనాడూ కుటుంబం గురించి ఆలోచించలేదు...కేవలం ప్రజలు, రాష్ట్రం గురించే ఆలోచించారని భువనేశ్వరి చెప్పారు.

### అంతులేని దుర్మార్గాలు

వైసీపీ రాక్షస ప్రభుత్వం టీడీపీ కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెట్టింది. నందం సుబ్బయ్య, మాచర్ల చంద్రయ్య వంటి టీడీపీ కార్యకర్తలను దుర్మార్గంగా నడిరోడ్డుమీద నరికి చంపేశారు. బంగారుపాళ్యంలో హంసవేణి అనే మహిళ మంచినీళ్లు రావడం లేదని అడిగినందుకు వైసీపీ రాక్షసులు ఆమె కళ్లు పీకేశారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను కూడా వదలకుండా వేధించి చంపుతున్నారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. చిత్తూరు జిల్లాలో మిస్బా అనే పదో తరగతి విద్యార్థినిని వైసీపీ నేతలు వేధించడం వల్ల ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. ఇటీవల నందికొట్కూరు నియోజకవర్గం లో ఓ ముస్లిం మహిళను వైసీపీ నాయకుడు అడ్డగించి బురఖా తీసి వేధించాడు. నాకు తెలియని అనేక సంఘటనల్లో రాష్ట్ర ప్రజలు ఇంకా అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. తాజాగా విశాఖలో ఓ మహిళపై పెట్రోల్ పోసి వైసీపీ నేతలు నిప్పంటించారని భువనేశ్వరి అన్నారు.

### రాష్ట్రం పరువు తీస్తున్నారు

అసెంబ్లీలో ప్రజలకు ఉపయోగపడే అంశాలు మాట్లాడాల్సిన వైసీపీ ప్రజాప్రతినిధులు...నన్ను అవమానిస్తూ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డాను...అసెంబ్లీ గౌరవ ప్రతిష్టలను దిగజారుస్తున్నారని నేను ఆ సమయంలో బాధపడ్డాను. నా తండ్రి నాకు నేర్పిన క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదలతో నేను నా కుటుంబాన్ని సమర్థవంతంగా ముందుకు నడుపుతున్నాను. నా తల్లి నాకు నేర్పిన మంచిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళుతున్నాను. వైసీపీ నేతలు రాష్ట్ర ప్రజలకు గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం, ఇసుక మాఫియా ఎలా చేసి డబ్బులు సంపాదించాలో నేర్పుతున్నారు...రాష్ట్రం పరువు తీస్తున్నారు..రాష్ట్ర ప్రజలు సిగ్గుతో తలదించుకునేలా చేస్తున్నారు. రాష్ట్రంలోని మహిళలు వైసీపీ పాలనలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు..మానసిక వేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో 30,196మంది మహిళలు ఈ ఐదేళ్లలో అదృశ్యం అయ్యారు..వారి గురించి ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వైసీపీ ప్రభుత్వం కల్తీ మద్యాన్ని అమ్ముతోంది...దీనివల్ల అమాయకులు అనారోగ్యం పాలవుతున్నారని భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు.

### రాక్షస ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలి

ఎన్టీఆర్ ట్రస్టుకు నేను మేనేజింగ్ ట్రస్టీగా ఉన్నాను...ఈ ట్రస్టు విషయంలోనూ చంద్రబాబు పేదవారి గురించే ఆలోచిస్తున్నారు. చల్లపల్లిలో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా 6,449మంది కార్యకర్తల బిడ్డలు ఉచితంగా చదువుకున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల జెండాలు వేరైనా....అజెండా ఒక్కటే....ఆ అజెండా ప్రజల ప్రభుత్వాన్ని స్థాపించడమే. రాష్ట్ర ప్రజలంతా చేయి చేయి కలిపి ప్రజాప్రభుత్వాన్ని స్థాపించాలి...రాక్షస ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలి. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేసి ప్రజాప్రభుత్వాన్ని తీసుకురావాలి. కుటుంబానికి తండ్రి ఎంత అవసరమో...ఈ రాష్ట్రానికి నాయకుడు అంత అవసరం...ఆ నాయకుడు చంద్రబాబునాయుడు. చంద్రబాబు చివరి నిమిషం వరకు మీకోసమే బతుకుతారని భువనేశ్వరి అన్నారు.

### తెలుగు పౌరుషం చూపిద్దాం

స్వాతంత్ర్య ఉద్యమంలో యావత్ భారతదేశం మహాత్మాగాంధీకి చేయూతనిచ్చారు కాబట్టి మనకు స్వాతంత్ర్యం వచ్చింది...అలాగే మన ప్రజా ప్రభుత్వం రావాలంటే మనమంతా చంద్రబాబుకు చేయి చేయి కలిపి అందించాలి. టీడీపీని స్థాపించింది ఎన్టీఆర్..ఎన్టీఆర్ రాజకీయ వారసులు పార్టీ కార్యకర్తలు. పార్టీని నడిపించేది చంద్రబాబు. టీడీపీని ముందుకు తీసుకెళ్లేందుకు లక్షలాది పసుపు సైనికులు ఉన్నారు. మరో నెలలో మనం ఓ కురుక్షేత్రాన్ని ఎదుర్కోబోతున్నాం...ఈ కురుక్షేత్రంలో మన ఆయుధం ఓటు. మన ఓటు హక్కుతో దుర్మార్గ ప్రభుత్వాన్ని గద్దె దించాలి...ప్రజా ప్రభుత్వాన్ని తీసుకురావాలి. ఈ కురుక్షేత్ర యుద్ధంలో మన సైకిల్ స్పీడు పెంచుదాం...అడ్డొచ్చిన వైసీపీ దుర్మార్గులను తొక్కుకుంటూ ముందుకు వెళదాం...పసుపు జెండాను ఎగరేద్దాం. ఎక్కడా వెనక్కి తిరిగి చూడొద్దు. తెలుగు పౌరుషం అంటే ఏంటో రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రుచి చూపించాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.

చైతన్యరథం
























# ఎన్నికల్లో గొడవలకు వైసీపీ స్కెచ్

**ఎన్ని కుట్రలు పన్నినా కూటమిదే ఘనవిజయం! - కోయంబత్తూరుకు కూడా ఏపీ గంజాయి వెళ్తోంది - మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్**

మంగళగిరి(చైతన్యరథం): ఐదేళ్ల అరాచకపాలనలో నరకం చూసిన రాష్ట్రప్రజలు కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు, ప్రజాతీర్పు మాకు అనుకూలంగా ఉంది, జగన్ ఎన్నికుట్రలు పన్నినా మా విజయాన్ని ఆపలేరని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి టౌన్‌లోని సమృద్ధి అపార్ట్‌మెంట్ వాసులతో శనివారం యువనేత సమావేశమయ్యారు. ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైనవి, వైసీపీ నాయకులు కావాలని గొడవలు సృష్టిస్తారు, ప్రజలు ఓపికతో తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు. వైసీపీ పాలనలో గంజాయి పంటను కుటీర పరిశ్రమలా మార్చేశారు. నేను ప్రచారం కోసం కోయంబత్తూరు వెళ్తే అక్కడ కూడా ఏపీ నుండి గంజాయి సరఫరా అవుతోందని చెప్పారు. జగన్ అప్పులు చేసి బటన్ నొక్కుతూ ఆ భారాన్ని పన్నుల రూపంలో ప్రజలపై వేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కియా, టీసీఎల్,



హెచ్‌సీఎల్ వంటి పరిశ్రమలను రప్పించడంతో లక్షలాది యువతకు ఉద్యోగావకాశాలు లభించాయి. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాలేదు, 2019లో ప్రజావేదిక విధ్వంసంతో పాలన ప్రారంభించిన జగన్ రివర్స్ పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. మూడుముక్కలాటతో ఏ ఒక్క ప్రాంతంలోనూ ఒక్క ఇటుక వేయలేదు. తాను మాత్రం విశాఖలో నిబంధనలకు విరుద్ధంగా రూ. 500 కోట్లతో విలాసవంతమైన ప్యాలెస్ నిర్మించుకున్నారు. ఈ కట్టడానికి అనుమతులు లేవని కేంద్రం రూ.200 కోట్ల ఫైన్ విధించింది. ఒక్కడి కోసం 700 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. ఈ డబ్బుతో మంగళగిరి నియోజకవర్గంలో ఇళ్లులేని పేదలందరికీ ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇవ్వొచ్చు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిజిల్లాలో అక్కడఉన్న వనరులను బట్టి వివిధరకాల పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సారిస్తాం. విశాఖలో ఐటీ, శ్రీకాకుళంలో ఫార్మా, గోదావరి జిల్లాల్లో ఆక్వా, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, అనంతపురంలో ఆటోమొబైల్స్, డిఫెన్స్ పరికరాల పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. తద్వారా రాష్ట్రంలో సంపద రెండున్నర రెట్లు పెరుగుతుంది. అప్పుడు ఇప్పటికంటే మెరుగైన సంక్షేమాన్ని పేదలకు అందిస్తాం. రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా అభివృద్ధి చేయాలన్నది మా లక్ష్యం. ఈ లక్ష్యసాధన కోసం అహర్నిశలు కష్టపడతామని యువనేత లోకేష్ చెప్పారు.

## మార్పు కోసమే వచ్చా..

# మంగళగిరి చరిత్ర తిరగరాస్తా!

- అభివృద్ధిచేసి ప్రజల మనసులను గెలుస్తా
- పసుపుజెండా ఎగరేసి అభివృద్ధికి చిరునామాగా మారుస్తా
- యువనేత నారా లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): మార్పుకోసమే మంగళగిరికి వచ్చా... 1985 తర్వాత ఇక్కడ టీడీపీ గెలవలేదు, ఈసారి పసుపుజెండా ఎగరేసి చరిత్ర సృష్టిస్తా, మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మార్చి ప్రజల మనసుల్లో స్థానం సంపాదిస్తానని యువనేత నారా లోకేష్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి సమృద్ధి అపార్ట్‌మెంట్ వాసులతో శనివారం యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... గత ఎన్నికల్లో మంగళగిరిలో ఓడిపోయినా నా సొంతం అనుకుని నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని సేవలందిస్తున్నా. సొంతడబ్బుతో 29 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలిచా. శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక పేదరికం లేని మంగళగిరిగా తీర్చిదిద్ది, మంగళగిరి మోడల్‌ను దేశానికి పరిచయం చేస్తా. ప్రజలు కోరక



పోయినా మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పన్నుల భారం పెంచారు. మౌలిక సదుపాయాలను మాత్రం విస్మరించారు. పంచాయతీలుగానే కొనసాగించాలని అనేక గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కార్పొరేషన్ అంశం కోర్టు పరిధిలో ఉంది. ప్రజాభీష్టం మేరకు రెండింటినీ మున్సిపాలిటీగా మార్చి పన్నులభారం తగ్గిస్తాం. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంగళగిరి నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు కుళాయి ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందిస్తాం.

### బ్లాక్ డెవలప్‌మెంట్ మోడల్‌తో అభివృద్ధి

బ్లాక్ డెవలప్‌మెంట్ విధానంలో రోడ్లు, పార్క్ లు, ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుచేస్తాం. ఇక్కడ 25 ఏళ్లుగా రెండు కుటుంబాలను ఆదరించారు. వారు ఒక్క పరిశ్రమగానీ, ఉద్యోగం గానీ తీసుకురాలేకపోయారు. స్వర్ణకారులు అధికంగా ఉన్నందున మంగళగిరిలో గోల్డ్ సెజ్ ఏర్పాటుచేసి, 30వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. నేను ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు ప్రోత్సాహకాలు అందించి నియోజకవర్గానికి అనేక ఐటీ పరిశ్రమలు తీసుకువస్తే.. జగన్ వచ్చాక అవన్నీ తరలిపోయాయి. మంగళగిరికి పరిశ్రమలుతెచ్చి యువతకు ఉద్యోగాలిచ్చే బాధ్యత నేను తీసుకుంటా. మంగళగిరి ప్రాంతంలో ఆహ్లాదకరమైన కొండలు ఉన్నాయి, హైకింగ్ ట్రయల్స్ ఏర్పాటుచేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ ఎన్నికల్లో 53,500 ఓట్ల భారీ మెజార్టీతో నన్ను గెలిపిస్తే చంద్రబాబు, పవన్‌తో దెబ్బలాడి నిధులు తీసుకువస్తానని లోకేష్ చెప్పారు.



### లోకేష్ దృష్టికి అపార్ట్‌మెంట్ వాసుల సమస్యలు

తాడేపల్లి సమృద్ధి అపార్ట్‌మెంట్ వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉద్యోగాలు కల్పించాలి. ఇందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేయాలి. అమరావతిలో స్థలాలు కొంటే పట్టాలు ఇవ్వలేదు. యానిమేషన్ రంగాన్ని ప్రోత్సహించాలి. పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించి, ఇతర ప్రాంతాలకు వలసవెళ్లకుండా చూడాలి. రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వకుండా రెవిన్యూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... మంగళగిరి నియోజకవర్గంలో పసుపు, మిర్చి వంటి స్పైసెస్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేసి రైతులకు లాభసాటి చేస్తాం. సాంప్రదాయ కోర్సులతోపాటు విద్యతోపాటు ఉపాధి కల్పించే ప్రొఫెషనల్ కోర్సులు ప్రవేశపెడతామని, కేజీ నుంచి పీజీ వరకు సిలబస్‌లో మార్పు తెస్తామని లోకేష్ చెప్పారు.









# మహా యజ్ఞంలా సాగిన భువనేశ్వరి నిజం గెలవాలి

## - ముగింపు సభలో నెట్టెం రఘురాం



తిరువూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి గత ఆరు నెలలుగా నిజం గెలవాలి...నిజమే గెలవాలి అని నినదిస్తూ ప్రజల్లో తిరుగుతున్నారని విజయవాడ పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురాం అన్నారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో జరిగిన నిజం గెలవాలి ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై ఏపీ ముఖ్యమంత్రి జగన్ దౌర్జన్యాలు ప్రజలకు తెలియజేసేందుకు భువనేశ్వరి కఠోర దీక్ష చేపట్టారన్నారు. ఏనాడూ రాజకీయాల్లోకి రానటువంటి భువనేశ్వరి నేడు ప్రజల మధ్యకు రావాల్సిన పరిస్థితిని వైసీపీ ప్రభుత్వం తెచ్చింది. భువనేశ్వరి తండ్రి, భర్త ముఖ్యమంత్రులుగా పనిచేసినా ఏనాడూ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ విషయాల్లో జోక్యం చేసుకోలేదు. ఏపీ ముఖ్యమంత్రి జగన్ అరాచకాలు ఇకపై రాష్ట్రంలో చెల్లనివ్వకుండా ప్రజలు అడ్డుకట్ట వేయాలి. ప్రపంచదేశాల్లో ఏపీ కీర్తి ప్రతిష్టలను చంద్రబాబు ఇనుమడింపజేశారు. ప్రపంచ నేతలకు సైతం చంద్రబాబు పరిపాలనా సామర్ధ్యం తెలుసు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 203మంది కార్యకర్తలు గుండెపోటుతో మృతిచెందారు. వారి కుటుంబాలను పరామర్శించేందుకు 25పార్లమెంటు, 95అసెంబ్లీ నియోజకవర్గాల్లో భువనేశ్వరి నిర్విరామ పర్యటన చేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి దృష్టికి రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలను తీసుకొచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమం పర్యటన సమయంలోనే మహిళా దినోత్సవం రోజున కలలకు రెక్కలు కార్యక్రమాన్ని భువనేశ్వరి ప్రారంభించారు. ఆర్థిక ఇబ్బందులతో చదువుల్లో ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్న విద్యార్థినులకు ప్రొఫెషనల్ కోర్సులు చదువుకునే వెసులుబాటును కలలకు రెక్కలు కార్యక్రమం ద్వారా కల్పించారు. త్వరలోనే చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారు...రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కారం కాబోతున్నాయి. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని రఘురాం పిలుపు ఇచ్చారు.

### అందరికీ ఆదర్శం భువనమ్మ: కేశినేని చిన్ని



కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని చిన్ని మాట్లాడుతూ నారా భువనేశ్వరి రెండు రోజులు తిరువూరు నియోజకవర్గంలో పర్యటించడం మన అదృష్టం అన్నారు. భువనమ్మ ఏనాడూ ముఖ్యమంత్రి కూతురుగా, ముఖ్యమంత్రి భార్యగా దర్పాన్ని ప్రదర్శించలేదు. నిజాయితీపరుడైన చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో 203మంది కార్యకర్తలు గుండెపోటుతో చనిపోయారు. చంద్రబాబు అరెస్టు సమయంలో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను భువనమ్మ నేరుగా వెళ్లి పరామర్శించడం అభినందనీయం. రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా..వెంటనే వచ్చి ఆదుకునేది ఎన్టీఆర్ ట్రస్టు ఒక్కటే. ఇలాంటి ఎన్టీఆర్ ట్రస్టును నడుపుతున్న మహోన్నత వ్యక్తి భువనమ్మ. వైసీపీకి ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రం అధోగతి పాలైంది. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు గెలవాలి. ఈ గెలుపుతో నిజం కూడా గెలుస్తుంది. చంద్రబాబు చేసిన శపథం ప్రకారం కౌరవ సభను గౌరవ సభగా చేయాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను గెలిపించి శాసనసభకు పంపాలి. మా కుటుంబం మొత్తం భువనమ్మనే ఆదర్శంగా తీసుకోవాలని నేను చెబుతూ ఉంటాను...భువనమ్మ నిరాడంబరత ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలన్నారు.

### కన్నతల్లిలా ప్రేమ చూపించిన భువనమ్మ: పంచుమర్తి అనురాధ



కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రూ.2లక్షల కోట్లు సంక్షేమ పథకాల ద్వారా అందించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.68వేల కోట్లు ఖర్చుపెట్టిన దార్శనికుడు చంద్రబాబు. మహిళలను అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు అనేక పథకాలు తీసుకొచ్చిన వ్యక్తి చంద్రబాబు. ఉమ్మడి ఏపీలో హైటెక్ సిటీ నిర్మించి...ఐటీ రంగాన్ని తెలుగు ప్రజలకు పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా నారా భువనేశ్వరి 27రకాల సేవలు అందిస్తున్నారు. మోడల్ స్కూలు నడుపుతూ 6వేల మంది విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్న మహాసాధ్వి భువనమ్మ. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో తట్టుకోలేని పలువురు కార్యకర్తలు గుండెపోటుతో చనిపోయారు. చంద్రబాబును జైల్లో చూడడం...కార్యకర్తలు గుండెపోటుతో చనిపోవడం...చూసి భువనమ్మ చలించిపోయారు. కార్యకర్తల మరణాలు తెలుసుకున్న చంద్రబాబు ఆదేశాల మేరకు భువనమ్మ నిజం గెలవాలి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 9,080 కిలోమీటర్ల ప్రయాణం చేసి 95 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా గమనించి, మహిళలు చెప్పుకున్న సమస్యలు విని భువనమ్మ చాలా కలత చెందారు. రాయలసీమ పర్యటనలో ఉన్న సమయంలో నారా భువనేశ్వరికి అక్కడి మహిళలు బ్రహ్మరథం పట్టారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను చూసి భువనేశ్వరి ఎంతో సంతోషించారు. నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన్న టీమ్ సభ్యుల పట్ల భువనమ్మ కన్నతల్లిలా కనబర్చిన ప్రేమను మాటల్లో వర్ణించలేను. నిజం గెలవాలి కార్యక్రమంలో భువనమ్మ కుటుంబ సభ్యులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని సమన్వయం చేసినందుకు ధన్యవాదాలు..కృతజ్ఞతలు తెలిపారు.

### మహోన్నతమైన వ్యక్తి భువనమ్మ: కొలికపూడి



కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరువూరు గెలవాలి....నిజం గెలవాలన్నారు. రాష్ట్రానికి ఆ చివర కుప్పం...ఈ చివర తిరువూరు నియోజకవర్గాలు ఉన్నాయి. మా నియోజకవర్గం మెట్ట ప్రాంతం. లేక నీళ్లు లేక వ్యవసాయం కుంటుపడింది. ఇక్కడి పరిశ్రమలు లేకపోవటంతో యువతకు ఉద్యోగాలు లేవు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తిరువూరును గెలిపిస్తాం...విజయవాడ ఎంపీగా కేశినేని చిన్నిని గెలిపిస్తాం. తిరువూరు గెలిస్తే నిజం గెలుస్తుంది...అమరావతి పోరాటం గెలుస్తుంది...రైతులు గెలుస్తారు..తెలుగుదేశం గెలుస్తుంది. నేడు తిరువూరు నియోజకవర్గంలో కనిపించే అభివృద్ధి, రోడ్లు, ఇళ్లు అన్నీ చంద్రబాబు పాలనలో ఏర్పాటయినవే. వైసీపీ ఐదేళ్ల పాలనలో తిరువూరు నియోజకవర్గంలో ఒక్క రోడ్డు వేయలేదు...నీళ్ల లేక కన్నీరు మింగి బతకాల్సిన దుస్థితి ఉంది. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 1750 టిడ్కో ఇళ్లను తిరువూరు ప్రజలకు కట్టిస్తే...ఈ వైసీపీ నాయకులు వాటిని ఇవ్వకుండా వేధిస్తున్నారు. రాష్ట్రంలో నిజం గెలవాలి అంటే...తెలుగుదేశం గెలవాలి. జగన్ అంటే అబద్ధం...చంద్రబాబు అంటే నిజం. చంద్రబాబుపై పెట్టిన స్కిల్ కేసులో ఆధారాలు లేక నాలుగు రోజుల క్రితం సిట్ కార్యాలయం వద్ద తప్పుడు ఆధారాలను తగులబెట్టారు. తండ్రి, భర్త ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పుడు...కొడుకు మంత్రిగా పనిచేసిన సమయంలోనూ ఏనాడూ రాజకీయాల్లో జోక్యం చేసుకోని మహోన్నతమైన వ్యక్తి భువనమ్మ గత ఐదేళ్లలో రాష్ట్రం నాశనం కావడం, ప్రజలు అన్యాయానికి గురవ్వడాన్ని చూసి..ప్రజలకు అండగా నిలబడేందుకు భువనమ్మ నేడు బయటకు వచ్చారు. గత ఐదేళ్ల క్రితం మనం చేసిన తప్పును వచ్చే ఎన్నికల్లో సరిచేసుకోవాలని రాష్ట్ర ప్రజలందరినీ కోరుతున్నాను. తిరువూరు ఈ ఐదేళ్లలో కోల్పోయిన అభివృద్ధిని మనం అధికారంలోకి వచ్చాక తెచ్చుకుందామని కొలికపూడి పిలుపు ఇచ్చారు.

### గొప్ప మనసున్న వ్యక్తి భువనమ్మ: తంగిరాల సౌమ్య



కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ సైకో పాలనలో చేయని తప్పుకు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారన్నారు. చంద్రబాబు అరెస్టు సమయంలో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శిస్తూ...వారిని ఓదారుస్తూ..వారి కష్టాల్లో పాలు పంచుకున్న గొప్ప మనసున్న వ్యక్తి భువనమ్మ. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తూ, హెరిటేజ్ సంస్థ నిర్వహణ బాధ్యతలతో తీరికలేకుండా ఉండే భువనమ్మ గత 6నెలలుగా ప్రజల మధ్యనే ఉన్నారు. వైసీపీ పాలనలో మహిళలపై అనేక అఘాయిత్యాలు జరిగాయి...కల్తీ మద్యానికి మహిళల మాంగల్యాలు మంటగలిశాయి. చంద్రబాబు తెచ్చిన డ్వాక్రా సంఘాల్లో ఎక్కడా లేనివిధంగా కోటి మంది సభ్యులు ఉన్నారు..అది చంద్రబాబు ఘన తే. రానున్న కాలంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారు. చంద్రబాబు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ మహిళా పక్షపాతే. చంద్రబాబు నాయుడు అనే నేను...అనే మాట వినేవ రకు చనిపోయిన కార్యకర్తల ఆత్మకు శాంతి ఉండదని సౌమ్య అన్నారు.

### భువనమ్మకు పాదాభివందనం: పొగాకు జయరామ్



కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షుడు పొగాకు జయరామ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి కాబోయేది నారా చంద్రబాబునాయుడే అని ఉద్ఘాటించారు. సైకో ముఖ్యమంత్రి దుర్మార్గపు చర్యల వల్ల ఏనాడూ బయటకు రానటువంటి ఎన్టీఆర్ కుమార్తె భువనమ్మ నేడు బయటకు రావాల్సిన పరిస్థితి వచ్చింది. చంద్రబాబుపై ఆధారాలు లేనటువంటి కేసులు పెట్టి 53రోజులు అక్రమంగా జైల్లో నిర్బంధించారు. చంద్రబాబు అరెస్టుకు సంబంధించిన కేసులో ఆధారాలు ఎందుకు లేవని వైసీపీ ప్రభుత్వాన్ని కోర్టులు చీవాట్లు పెట్టాయి. చంద్రబాబు అరెస్టు అయినప్పుడు రాజమండ్రిలో కూతవేటు దూరంలో కుమిలిపోతూ భువనమ్మ గడిపారు. చంద్రబాబు అరెస్టు సమయంలో కార్యకర్తల కుటుంబాలను ఓదార్చడానికి నిజం గెలవాలి కార్యక్రమాన్ని చేపట్టిన భువనమ్మకు పాదాభివందనం..భువనమ్మకు అండగా నిలిచిన మహిళా శక్తికి కూడా నా నమస్కారాలు. చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో ఉద్యమాల గడ్డ తెలంగాణలో ఐటీ ఉద్యోగులంతా రోడ్డు మీదకు వచ్చి సంఘీభావం తెలిపారు. నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించిన భువనేశ్వరి.. ప్రజల్లో చంద్రబాబు సంపాదించుకున్న అభిమానాన్ని కళ్లారా చూశారు. చంద్రబాబు రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలనే ఉద్దేశంతోనే పని చేశారు...అదేవిధంగా రెండు ప్రాంతాలను అభివృద్ధి చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలి. జాబు రావాలంటే...బాబు రావాలి...అనే విషయాన్ని ఏపీ ప్రజలు మరచిపోవద్దని జయరామ్ అన్నారు.

### చంద్రబాబుతోనే అభివృద్ధి: ముద్రేచ మాధవి



కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి భార్య ముద్రేచ మాధవి మాట్లాడుతూ చంద్రబాబుకు అండగా నిలిచిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు, భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి. తిరువూరు నియోజకవర్గంలో అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఏమీ లేవు. తిరువూరు నియోజకవర్గం బాగుపడాలంటే, మన బతుకులు బాగుండాలంటే మన ఓటును తెలుగుదేశం పార్టీకే వేయాలి. తిరువూరు నియోజకవర్గంలో 30తండాలు ఉన్నాయి...వారి సమస్యలు తొలగాలంటే టీడీపీకే ఓటు వేయాలని మాధవి కోరారు.

### ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేసుకుందాం: మనప్రోలు శ్రీనివాసరావు



కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి మనప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన దుర్మార్గపు పాలనను రాష్ట్ర ప్రజలంతా అర్థం చేసుకోవాలన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ నాయకులు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించలేదు. రానున్న ఎన్నికల్లో వైసీపీ నాయకులు ఓట్లు కోసం వస్తే..మీరు ఏం చేశారని మీకు ఓట్లు వేయాలని ప్రతి ఓటరు నిలదీయాలి. తిరువూరు నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా కొలికపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా పోటీచేస్తున్నారు...ప్రతి ఓటరు శ్రీనివాసరావును ఓటు ద్వారా ఆశీర్వదించాలి. 2019 ఎన్నికల ముందు జగన్ తల్లి, చెల్లి, భార్య రాష్ట్ర ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నాక ఎవరికీ కనిపించలేదు...వారు చెప్పిన విధంగా సంక్షేమ పథకాలూ రాలేదు. చంద్రబాబు పాలనలో పెట్టిన అన్న క్యాంటీన్లను సైతం వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసింది. కేశినేని చిన్ని మానవతా దృక్పథంతో ఆలోచించి అన్న క్యాంటీన్లను నిర్వహిస్తూ పేదవారి ఆకలి తీరుస్తున్నారు. రానున్న ఎన్నికల్లో కేశినేని చిన్ని, కొలికపూడి శ్రీనివాస్ లను గెలిపించాలని కోరుతున్నాను. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో పవన్ కళ్యాణ్ ఏమీ ఆలోచించకుండా చంద్రబాబుకు మద్దతుగా నిలిచారు. ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు టీడీపీతో భాగస్వాముల య్యారని శ్రీనివాసరావు చెప్పారు.

# జగన్‌లా మాటతప్పి, మడమతిప్పే వ్యక్తిని కాదు

**అహర్నిశలు కష్టపడి అభివృద్ధి చేసి చూపిస్తా - ఆగిన అమరావతి పనులను పరుగులు తీయిస్తాం - మంగళగిరి రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్**

మంగళగిరి (చైతన్యరథం): జగన్ మాదిరి మాటతప్పి మడమతిప్పే వ్యక్తిని కాదు, రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక ఇచ్చిన మాట ప్రకారం అహర్నిశలు కష్టపడి మంగళగిరిని దేశంలోనే రోల్ మోడల్ గా అభివృద్ధి చేసి చూపిస్తానని యువనేత నారా లోకేష్ చెప్పారు. మంగళగిరి కొత్తపేట రామ మందిరం సెంటర్, 13వవార్డు, ఆత్మకూరు వడ్డెర పాలెం సెంటర్లలో శనివారం ఏర్పాటు చేసిన రచ్చ బండ సభల్లో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పనిచేసే మనసుంటే అభివృద్ధి సాధ్యం. ఆర్కే మాదిరి నటన ఎందుకు? మంగళగిరి అభివృద్ధికి జగన్ రూ.1200 కోట్లు ఇస్తానని రూ. 12 కోట్లు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. రెండునెలల తర్వాత మళ్లీ ఆ పార్టీలో చేరి ఇప్పుడు చెల్లెమ్మను వెంటబెట్టుకుని ఓట్లు అడగానికి వస్తున్నారు. ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు? ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నిలబెట్టుకున్నారా? 2019లో ఓడిపోయినా సొంతనిధులతో 29 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ ప్రజల మనసు గెలిచే ప్రయత్నం చేస్తున్నా. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగిపోయిన అమరావతి పనులను పరుగులు తీయిస్తాం. సింహాచలం తరహాలో












అటవీ భూములను డీనోటిఫై చేసి శాశ్వత పట్టాలు ఇప్పిస్తాం. మైనారిటీలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

## 25ఏళ్లుగా ఒక్క ఇంటిపట్టా ఇచ్చారా?

ప్రజలు 25సంవత్సరాలుగా రెండు కుటుంబాలకు అవకాశమిచ్చారు. మంగళగిరి ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పువచ్చిందా? సమస్యలు పట్టించుకున్నారా? ఒక్కరికైనా ఇంటిపట్టా ఇచ్చారా? ఎన్నికల్లో గెలిచాక ఎప్పుడైనా ముఖం చూపించారా? రెండునెలలు ఓపికపట్టండి. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక గత 25 ఏళ్లుగా నియోజకవర్గానికి జరిగిన నష్టాన్ని భర్తీచేసి, మంగళగిరిని అభివృద్ధి పథంలో నడిపిస్తా. భూగర్భ డ్రైనేజి ఏర్పాటుతో మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం. కృష్ణానది నుంచి పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి తాగునీరు అందజేస్తాం. నియోజకవర్గ పరిధిలో అన్నిరోడ్లు నిర్మిస్తాం. మంగళగిరికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది. మీ ఇంటిబిడ్డలా ఆశీర్వదించి రాబోయే ఎన్నికల్లో నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి, ఎంతఎక్కువ మెజారిటీ ఇస్తే చంద్రబాబుతో అంత బలంగా పోరాడి మంగళగిరి అభివృద్ధికి నిధులు తెస్తానని లోకేష్ పేర్కొన్నారు.



## 2014,19లో ఎందుకు బీసీలను నిలబెట్టలేదు: చిల్లపల్లి

జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... మంగళగిరిలో బీసీ అభ్యర్థికి టిక్కెట్ ఇచ్చామని ఈ రోజు జగన్ చెబుతున్నారు, 2014,19 ఎన్నికల్లో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జగన్ పాలనలో విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి అనుభవం, విజన్ ఉన్న చంద్రబాబు అవసరమన్నారు. మంగళగిరి టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ... ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ మహిళలు, యువతను దారుణంగా మోసగించార న్నారు. జె-బ్రాండ్ల మద్యంతో అమాయకుల ప్రాణాలు బలిగొంటున్నారు. కరెంటు, నిత్యావసర ధరలను విపరీతంగా పెంచారు. ఈ అన్యాయపు ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని కోరారు. బీజేపీ పట్టణాధ్యక్షుడు భాను ప్రకాష్ మాట్లాడుతూ... ఐదేళ్ల అరాచకపాలనలో రాష్ట్రప్రజలంతా నరకం చూశారన్నారు. రాక్షసపాలన నుంచి విముక్తి కోసం కూటమి అభ్యర్థి లోకేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు.

### లోకేష్ ఎదుట మంగళగిరి వాసుల సమస్యలు

రచ్చబండ సందర్భంగా మంగళగిరి కొత్తపేట వాసులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. గత ఐదేళ్లుగా మహిళలకు భద్రతలేదు. పట్టపగలు రోడ్లపైకి వెళ్లాలన్నా యువతులు భయపడే పరిస్థితి నెలకొంది. మంగళగిరిలో ట్రాఫిక్ సమస్య ఉంది, గుంటూరు-విజయవాడ, గ్రామీణ ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచాలి. వారానికి రెండురోజులు మాత్రమే కుళాయిల్లో తాగునీరు వస్తోంది. అదేమని కార్పొరేషన్ అధికారులను అడిగితే మోటార్లు పాడైపోయా యని చెబుతున్నారు. చెత్తపన్ను వసూలు చేస్తున్నా ఎక్కడి చెత్త అక్కడే ఉంచుతున్నారని వాపో యారు. మంగళగిరి పాతబస్టాండు సెంటర్ వాసులు తమ సమస్యలను విన్నవిస్తూ డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటుచేయాలి. మైనారిటీ విద్యార్థుల డ్రాపవుట్స్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుచేయాలి. ముస్లిం మహిళలకు సబ్సిడీపై స్వయం ఉపాధి రుణాలు అందించాలి. ప్రైవేట్ టీచర్లకు జీతాలు తక్కువగా ఉన్నాయి. తాగునీటి సమస్య, దోమలబెడద ఎక్కువగా ఉంది. ఇళ్లులేని వారికి ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. వీటిపై లోకేష్ స్పందిస్తూ... కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. కిస్మత్ బ్యాంకు తరహాలో ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటుచేస్తాం. పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు కల్పిస్తాం. మెగా డీఎస్సీతో పాటు పెండింగ్ పోస్టులు భర్తీచేస్తామని అన్నారు. కార్పొరేషన్ ను మున్సిపాలిటీగా మార్చి పన్నుల భారం తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.







# చంద్రబాబును కలిసిన అమర్నాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు

## - సోదరి హేమశ్రీ చదువు బాధ్యత చూసుకుంటానని చంద్రబాబు హామీ

రేపల్లె (చైతన్యరథం): రేపల్లెలో ప్రజాగళం పర్యటనకు వెళ్లిన టీడీపీ అధినేత నారా చంద్రబాబును అమర్నాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు కలిశారు. గతేడాది తన అక్కను వేధించిన వైసీపీ సానుభూతిపరుడు వెంకటేశ్వరరెడ్డిని ప్రశ్నించినందుకు అమర్నాథ్ గౌడ్ అనే పదవ తరగతి విద్యార్థిపై పెట్రోల్ పోసి హత్య చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో బీసీ వర్గానికి చెందిన అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి టీడీపీ అండగా నిలిచి పోరాడింది. బాధిత కుటుంబానికి నాడే పార్టీ తరపున చంద్రబాబు రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించారు. అమర్నాథ్ గౌడ్ సోదరి హేమశ్రీ ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ప్రజాగళం కార్యక్రమానికి శుక్రవారం రేపల్లె వెళ్లిన చంద్రబాబును కుటుంబసభ్యులతో వెళ్లి హేమశ్రీ కలిసింది. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. హేమశ్రీ ఉన్నత చదువులకు చంద్రబాబు హామీ ఇచ్చారు. తాను పోలీస్ అవ్వాలనుకుంటున్నాని హేమశ్రీ చెప్పగా...నువ్వు కష్టపడి చదువు అన్ని విధాగాలుగా అండగా ఉంటానని చంద్రబాబు భరోసా ఇచ్చారు.



# నీ ప్రచారం పిచ్చి తగలెయ్యా

## ఇకనైనా ఈ డ్రామాలు ఆపు జగన్: లోకేష్

అమరావతి(చైతన్యరథం): బస్సు యాత్రలో ప్రచారం కోసం సీఎం జగన్ చేస్తున్న డ్రామాలను టీడీపీ యువనేత నారా లోకేష్ తప్పుబట్టారు. సీఎం జగన్ బస్సు యాత్ర చేస్తుండగా, మార్గమధ్యంలో రోడ్డు పక్కన ఆయన కోసం ఓ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుడి కుటుంబం ఎదురుచూస్తుండడం, కృత్రిమ శ్వాస తీసుకుంటూ స్ట్రెచర్‌పై ఉన్న ఆ రోగిని చూసి సీఎం జగన్ తన కాన్వాయ్‌ని ఆపడం, ఆయన ఆ రోగి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితి పట్ల అధికారులకు ఆదేశాలు ఇవ్వడం తాలూకు ఓ వీడియోను లోకేశ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. నీ ప్రచార పిచ్చి తగలెయ్యా అంటూ జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. దిగజారుడు రాజకీయాల్లో నిన్ను కొట్టే వాడు దేశంలోనే లేడని నిరూపించావ్.. ఇకనైనా ఈ డ్రామాలు ఆపు జగన్ అంటూ ట్వీట్ చేశారు.

# పచ్చని చెట్లపై కక్ష దేనికి జగన్

## - మండిపడ్డ మాజీమంత్రి అమర్‌నాథ్‌రెడ్డి



అమరావతి (చైతన్యరథం): జగన్ పర్యటనకు వస్తుంటే పచ్చని చెట్లను నరికేయటంపై ఎక్స్ వేదికగా టీడీపీ నాయకుడు, మాజీమంత్రి అమర్‌నాథ్‌రెడ్డి మండిపడ్డారు. జగన్ వస్తున్నాడంటే... చెట్లు కొట్టేస్తున్నారు. చెట్లకు ఓట్లు లేవు కాబట్టి కొట్టేస్తున్నారు. మనుషులకు ఓట్లున్నాయి కాబట్టి... ఎన్నికలు దగ్గర్లో ఉన్నాయి కాబట్టి కొట్టడం లేదు., అంతే తేడా, నీడనిచ్చే చెట్లు నిన్నేం చేశాయి జగన్. నువ్వు.. నీ పార్టీ కొట్టుకుపోవ డానికి కొట్టేసిన చెట్ల కన్నీరు చాలు జగన్...అని దుయ్యబట్టారు.

# వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

## - విశాఖ ఘటనపై లోకేష్ ఆగ్రహం



అమరావతి (చైతన్యరథం): విశాఖపట్టణంలో వైసీపీ అఘాయిత్యాలకు అడ్డూ అదుపూ లేకుండాపోయిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవీఎంసీ 65వ వార్డు నివాసి జలుమూరి రాధపై అదే వార్డు వైసీపీ అధ్యక్షుడు మొదలవలస లోకనాథం పెట్రోల్ పోసి తగలబెట్టే ప్రయత్నం చేయడం చాలా దారుణం. జగన్ రెడ్డి పాలనలో సొంత తల్లి, చెల్లికే రక్షణలేదు. రాధలాంటి సామాన్య మహిళలకు ఇంకెక్కడిది రక్షణ? ఇంటిపట్టాకి లంచం ఎందుకు ఇవ్వాలని నిలదీసిన రాధను వైసీపీ నేత లోకనాథం సజీవ దహనం చేయాలను కోవడం, రాష్ట్రంలో వైసీపీ అరాచకాలకు అద్దంపడుతోంది. నిందితుడైన లోకనాథం, ఆయనకు సహకరించిన వైసీపీ నేతలను తక్షణమే అరెస్టు చేయాలి. కాలిన గాయాలతో ఉన్న బాధితురాలికి మెరుగైన చికిత్స అందించి, ప్రాణాలు కాపాడాలని అధికారులకు లోకేష్ విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నం గాజువాకలో ఓ మహిళపై పెట్రోల్ పోసి నిప్పంటిం చిన ఘటన కలకలం రేపింది. బాధితురాలి పేరు జలుమూరి రాధ. ప్రస్తుతం ఆమె విశాఖ కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. తన నివాసానికి పట్టా ఇప్పించాలని రాధ లోకనాథం అనే స్థానిక రాజకీయ నేతను ఆశ్రయించింది. పట్టా ఇప్పించేందుకు లోకనాథం డబ్బు డిమాండ్ చేశాడు. డబ్బు ఇచ్చేందుకు ఆమె నిరాకరించగా, ఈ సందర్భంగా చోటుచేసుకున్న ఘర్షణలో లోకనాథం... రాధపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు.

ఈ ఘటనపై బాధితురాలు రాధ పోలీసులను ఆశ్రయించింది. లోకనాథంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు లోకనాథం, పరో ఇద్దరిపై పోలీసుల కేసు నమోదు చేశారు. గతంలోనూ కుళాయి వేయిస్తానని లోకనాథం రూ.20 వేలు తీసుకున్నాడని, ఇంటికి పన్ను పుస్తకం వచ్చేలా చేస్తానని రూ.30 వేలు అడిగాడని రాధ ఆరోపించారు. తాను ఒప్పుకోకపోవడంతో మనుషుల్ని వెంటేసుకుని గతంలో ఓసారి దాడికి వచ్చాడని, సీపీకి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని రాధ వాపోయింది. ఇప్పుడు మళ్లీ స్థల వివాదంలో గొడవపెట్టుకున్నాడని, తన ప్రాణానికి హాని ఉందని, రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

ఈ ఘటనపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు. విశాఖలో వైసీపీ అఘాయిత్యాలకు అడ్డే లేకుండా పోయిందని మండిపడ్డారు. జలుమూరి రాధపై వైసీపీ నాయకుడి పెట్రోల్ దాడి యత్నం దారుణం అని విమర్శించారు.





# నిజం గెలవాలి చివరి రోజు రెండు కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ

తిరువూరు: నిజం గెలవాలి కార్యక్రమంలో చివరిరోజు శనివారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో రెండు కుటుంబాలను టీడీపీ అధినేత నారా భువనేశ్వరి పరామర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ధైర్యం చెప్పేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. మృతి చెందిన కార్యకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తనను చూసి ఉద్వేగానికి గురైన మృతుల కుటుంబసభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తిరువూరు పట్టణంలో గత ఏడాది సెప్టెంబర్ 19న మృతి చెందిన కుంచం సుబ్బారావు (53), తిరువూరు రూరల్ మండలం, కాకర్ల గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 17న మృతి చెందిన కోట విశ్వనాథం (65) కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించి ధైర్యం చెప్పారు.





# ఆత్మకూరులో నిరాశ్రయులకు న్యాయం చేస్తా!

## వడ్డెరపాలెం రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): రోడ్డు విస్తరణ పేరుతో ఆత్మకూరులో అర్థరాత్రి వచ్చి ఆళ్ల రామకృష్ణారెడ్డి పేదల ఇళ్లు కూల్చేశారు.. కూల్చివేతలకు వ్యతిరేకంగా పోరాటం చేసింది తెలుగుదేశం, జనసేన పార్టీలు.. వైకాపా ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయలేదు.. రెండు నెలలు ఓపిక పడితే నిరాశ్రయులైన పేదలకు మేం న్యాయం చేస్తానని యువనేత నారా లోకేష్ చెప్పారు. మంగళగిరి రూరల్ ఆత్మకూరు వడ్డెరపాలెం సెంటర్ లో శనివారం నిర్వహించిన రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... 2019 ఎన్నికల్లో ఓడిపోయినా మంగళగిరిని నా సొంతం అనుకుని సేవచేస్తున్నా. నియోజకవర్గంలో పాదయాత్ర చేసి, ప్రజాసమస్యలు నేరుగా తెలుసుకున్నా, మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంగళగిరి రూపురేఖలు మారుస్తా. ఇళ్లకు పట్టాలు ఇచ్చి శాశ్వత భూహక్కు కల్పించడంతో పాటు అర్హులైన అందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం. భూగర్భ డ్రైనేజీ, ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామని అన్నారు. వడ్డెరపాలెం వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువస్తూ... తాగునీటి సౌకర్యం కల్పించాలి. ఇళ్లులేని వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలి, వడ్డెర సోదరులకు కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలి. ఇసుక ధరలు తగ్గించాలి. చేనేత రంగంపై ఆధారపడిన డైయింగ్ వర్కర్స్ ను ఆదుకోవాలి. పెన్షన్, విద్యాదీవెన, అమ్మఒడి పథకాలు సక్రమంగా అందడం లేదని వాపోయారు. లోకేష్ స్పందిస్తూ పాత ఇసుక విధానం ద్వారా ఇసుక ధరలు తగ్గిస్తామని, కోతలు లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. కాలేజీలకే నేరుగా ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు అందిస్తామన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మించడంత పాటు డైయింగ్ వర్కర్లకు మెరుగైన పనిముట్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.







## ముగిసిన నిజం గెలవాలి

**- 203 కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సాయం అందించిన భువనేశ్వరి**





తిరువూరు(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర శనివారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ముగిసింది. చివరిరోజు రెండు కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. మొత్తం 203మంది పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. 2023 అక్టోబర్ 25న ఉమ్మడి చిత్తూరు జిల్లా, చంద్రగిరి నియోజకవర్గంలో నిజం గెలవాలి యాత్ర ప్రారంభమయింది. శనివారం ఉమ్మడి కృష్ణాజిల్లా, తిరువూరు నియోజకవర్గం, తిరువూరు పట్టణంలో ముగిసింది. నిజం గెలవాలి - ప్రజా ప్రభుత్వం రావాలి పేరుతో తిరువూరులో నిర్వహించిన నిజం గెలవాలి ముగింపు సభకు మహిళలు భారీ ఎత్తున హాజరయ్యారు. సభ ముగిసిన అనంతరం భువనేశ్వరి రోడ్డు మార్గంలో ఉండవల్లి నివాసానికి బయలుదేరారు.




## భువనేశ్వరికి కృతజ్ఞతల వెల్లువ

**నెంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అయిన 'నిజం గెలవాలి ఎన్డీఏ రావాలి'**

అమరావతి(చైతన్యరథం): నిజం గెలవాలి యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన నారా భువనేశ్వరికి ఎక్స్ వేదికగా నెటిజన్లు వెల్లువలా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. 'నిజం గెలవాలి ఎన్డీఏ రావాలి' (NijamGelavaliNDARavali) హ్యాష్ ట్యాగ్ శనివారం దేశవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అయింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్తాపానికి గురై చనిపోయిన కార్యకర్తల కుటుంబాలన్నింటినీ నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి పరామర్శించి, ఆర్థిక సహాయం అందించి, పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. నిజం గెలవాలి యాత్రను విజయవంతంగా పూర్తిచేసిన భువనమ్మను అభినందిస్తూ ఎక్స్ వేదికగా వేల సంఖ్యలో నెటిజన్లు ట్వీట్‌లు చేశారు.

చైతన్యరథం





# ఘనంగా ముగింపు సభ

తిరువూరులో జరిగిన నిజం గెలవాలి ముగింపు సభకు మహిళలు భారీగా తరలివచ్చారు. కఠోర దీక్షతో భువనేశ్వరి సాగించిన నిజం గెలవాలి యాత్రలో మొత్తం 203 మంది పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించింది. ధైర్యం చెప్పారంటూ సభలో వక్తలందరూ కొనియాడారు. తొలుత సభా ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహానికి భువనేశ్వరి, కేశినేని చిన్ని, కొలికపూడి శ్రీనివాస్, టీడీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నిజం గెలవాలి - ప్రజా ప్రభుత్వం రావాలంటూ చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక మనస్తాపానికి గురై మృతిచెందిన 203మంది పార్టీ కార్యకర్తలకు సభ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించింది.











# నవరత్నాలతో మోసం చేసిన జగన్

- చిత్తుగా ఓడించాలని బాలకృష్ణ పిలుపు



కదిరి: నవరత్నాలతో సీఎం జగన్ ప్రజలను మోసం చేశారని టీడీపీ అగ్రనాయకుడు, హిందూ పూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో స్వర్ణాంధ్ర సాకార యాత్ర పేరిట బాలకృష్ణ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇందులో భాగంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో బాలకృష్ణ మాట్లాడుతూ సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. నరసింహస్వామి కదిరి ప్రాంతాన్ని కాపాడుతుంటే, తల్లి , చెల్లిని రోడ్డుపైకి తీసుకువచ్చి సొంత బాబాయ్‌ను హత్య చేసిన నిందితులను జగన్ కాపాడుతున్నారని మండిపడ్డారు. రాయలసీమలో చంద్రబాబు సాగునీరు పారిస్తే సైకో జగన్ మాత్రం రక్తం పారిస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక్క ఛాన్స్‌తో అన్ని వర్గాలను నిండా ముంచారన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. ముస్లిం, మైనార్టీలకు అండగా నిలబడేది టీడీపీనేనని చెప్పారు. జగన్ వచ్చాక రాష్ట్రం నుంచి పరిశ్రమలు పోయాయని మండిపడ్డారు. ఏపీని జగన్ భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలో ముస్లింల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాం. జగన్ వచ్చిన తర్వాత ఆ పథకాలను రద్దు చేశారు. సైకో ప్రభుత్వాన్ని తరిమితేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయి. 20 ఏళ్లుగా మీ కోసం బతుకుతున్న వ్యక్తి కందికుంట వెంకట ప్రసాద్. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న వ్యక్తిని గెలిపించండి. రాబోయే రణరంగంలో డబ్బు, మద్యం, మాంసానికి మోసపోవద్దు. వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలని బాలకృష్ణ పిలుపు ఇచ్చారు.

# చేనేతలకు జగన్ చేసిందేమీలేదు

- మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప ధ్వజం

- ఎన్నికల కోసం కపట ప్రేమ
- చేనేతలపై జగన్ రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలే
- టీడీపీ పాలనలోనే చేనేతలకు మేలు
- టీడీపీ హయాంలో 50 ఏళ్లకే చేనేతలకు పెంఛన్, 110 కోట్ల రుణమాఫీ



అమరావతి(చైతన్యరథం): చేనేతలపై జగన్ రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలేనని.. తాడేపల్లి ప్యాలెస్ వదలని జగన్‌కు చేనేతలు అంటే ఎవరో కూడా అవగాహన లేదని టీడీపీ నాయ కుడు, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప విమర్శిం చారు. శనివారం జూమ్ ద్వారా మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు చేనేతలపై జగన్ రెడ్డి కపట ప్రేమ చూపిస్తున్నారని కిష్టప్ప అన్నారు. జగన్ పాలనలో 80 వేల మంది చేనేతలకు మాత్రమే లబ్ధి చేకూరిందన్నారు. తాడేపల్లి కొంప నుండి బయటకు రాని జగన్ కు.. మిగిలిన చేనేతలు కనపడలేదా అని ప్రశ్నించారు? 100 మంది చేనేత కార్మికుల మృతికి జగనే కారణమ న్నారు. చేనేతల ఉచిత విద్యుత్ సబ్సిడీకి జగన్ గండి కొట్టారన్నారు. వైఎస్ఆర్ కూడా చేనేతలకు చేసింది ఏమీ లేదన్నారు. రాజారెడ్డి, నేడు జగన్ రెడ్డిల రౌడీ రాజ్యంలో చేనేతలపై దాడులు పెరిగాయన్నారు. చంద్రబాబు పెట్టిన నేతన్న నేస్తం పథకాన్ని జగన్ పెట్టానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

**చంద్రబాబు పాలనలోనే చేనేతలకు మేలు**

చంద్రబాబు హయాంలోనే చేనేతలకు మేలు జరిగిందని నిమ్మల కిష్టప్ప అన్నారు. దాదాపు 100 కోట్ల రూపాయల మేర చేనేతల రుణాలు మాఫీ చేసి చేనేతలకు మేలు చేశారన్నారు. 50 ఏళ్లు దాటిన చేనేతలకు పింఛన్ అందించి భరోసా కల్పించార్నారు. టీడీపీ చేనేతల సంక్షేమానికి కృషి చేస్తే, చేనేతలకు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీలు అందకుండా జగన్ తుంగలో తొక్కాడని మండిపడ్డారు. చేనేతల సంక్షేమాన్ని పట్టించుకోకుండా... చేనేతల ప్రాణాలు తీస్తున్న ఈ జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తప్పకుండా చేనేత కార్మికులు బుద్ధి చెబుతారని కిష్టప్ప స్పష్టం చేశారు.

# ఆడబిడ్డలపై పెచ్చుమీరుతున్న వైసీపీ మృగాల అఘాయిత్యాలు

- తల్లిని, చెల్లిని పట్టించుకోని జగనే మూకలకు ఆదర్శం
- ఓటు హక్కుతో మహిళలు జగన్‌కు బుద్ధి చెప్పాలి
- మండిపడ్డ అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం): ఆడబిడ్డలపై వైసీపీ మృగాల అరాచకాలు పెచ్చుమీరిపోతు న్నాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. తల్లిని, చెల్లిని పట్టించుకోని జగన్‌నే ఆదర్శంగా తీసుకుని వైసీపీ మూకలు దారుణాలకు పాల్పడుతున్నార న్నారు. ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి, మళ్లీ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాబోమని గుర్తించిన వైసీపీ గూండాలు సామాన్యులు, ప్రజలపై బరితెగించి దాడులకు పాల్పడుతు న్నారని ధ్వజమెత్తారు. విశాఖ నగరం గాజు వాకలో జలుమూరి రాధ అనే మహిళపై 65వ వార్డు వైసీపీ అధ్యక్షుడు లోకనాథం దాడి చేసి మంటల్లో నెట్టి హత్యాయత్నానికి పాల్పడటం దారుణమన్నారు. వైసీపీ తప్పులను ఎత్తిచూపి నం దుకు, ఇంటి పట్టాకి లంచం ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించినందుకు దాడికి పాల్ప డ్డారు. వేధింపులు తట్టుకోలేక గతంలో ఎన్నో సార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోకపోవడం హేయం. తల్లిని, చెల్లిని పట్టించు కోని జగన్ లాంటి వ్యక్తి మళ్లీ ముఖ్యమంత్రి అయితే సాధారణ మహిళలను ఏం పట్టించు కుంటారు? జగన్ పాలనలో ఆడబిడ్డలు పట్టప గలు బయటకు రావాలంటేనే భయపడిపో తున్నారు. వైసీపీ నాయకులు మృగాల్లా మహిళలపై దాడులకు పాల్పడుతున్నా చర్యలు శూన్యం. ఇటువంటి పాలకులకు మహిళలం దరూ తమ ఓటు హక్కు ద్వారా బుద్ధి చెప్పాలని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

# ఎన్నికల నియమావళిపై కనీస అవగాహన లేని అధికారులు

- వాలంటీర్లపై నోటికొచ్చినట్లు మాట్లాడిన మంత్రి ధర్మాన
- విద్యార్థులతో ప్రచారం చేయిస్తున్న ఆంధ్రా వర్శిటీ వీసీ
- చర్యలు తీసుకోవాలంటూ సీఈఓకు టీడీపీ నేతల ఫిర్యాదు




అమరావతి(చైతన్యరథం): వాలంటీర్లను కించపరిచే విధంగా మాట్లాడిన మంత్రి ధర్మాన ప్రసాదరావు, ముఖ్యమంత్రి కోసం విద్యార్థులతో ఎన్నికల సర్వేలు చేయిస్తున్న ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రసాద్ రెడ్డి, ఎన్నికల నియమావళి, విధులపై కనీస అవగాహన లేని విజయవాడ అధికారులపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వర రావు, కేఎస్ జవహర్ శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలు మాట్లాడారు.

**మంత్రి ధర్మానపై చర్యలు తీసుకోవాలి: వర్ల రామయ్య**

వాలంటీర్లకు మేమెంతో చేశాం.. నెత్తి మీద కిరీటం పెట్టాం.. కానీ ఇప్పుడు వాలంటీర్లు మా మాట వినడం లేదు.. మా పై బురద జల్లుతున్నారు.. ఇదే పరిస్థితి కొనసాగితే వాళ్ళని పీకేయండి అంటూ వాలంటీర్లను మంత్రి ధర్మాన ప్రసాదరావు అగౌరవ పరిచా రని వర్ల రామయ్య అన్నారు. చెప్పిన మాట వినని వాలంటీర్లను పీకేయండి అని బెదిరిస్తు న్నారు. వాళ్ళనే రాజీనామా చేయమనండి, లేదంటే మనమే తీసేద్దామని నోటికి వచ్చినట్లు మంత్రి ధర్మాన మాట్లాడుతున్నాడు.వైసీపీ నాయకుల మనసులో వాలంటీర్ల స్థానం ఏంటో మంత్రి ధర్మాన వ్యాఖ్యలను బట్టి అర్థమవుతోంది.

జగన్ మోహన్ రెడ్డికి, వైసీపీకి సేవ చేయడం కోసం మాత్రమే తమను నియమించుకున్నారని వాలంటీర్లు అర్థం చేసుకోవాలి. ఇలా వాలంటీర్లను భయభ్రాంతు లకు గురి చేస్తున్న మంత్రి ధర్మాన పై చర్యలు తీసుకోవాలి. మంత్రి ధర్మాన మాట్లాడిన వ్యాఖ్యలను ఆధారాలతో సహా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు మంత్రి ధర్మానపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వర్ల డిమాండ్ చేశారు

**జగన్ రెడ్డి మెప్పు కోసం ఆంధ్రావర్సిటీ వీసీ తాపత్రయం...**

వాట్సాప్‌లో జగన్ జిందాబాద్ అంటూ పోస్టులు ఫార్వార్డ్ చేసిన నాగార్జున యూనివర్సి టీలో పనిచేస్తున్న సూపిరింటెండెంట్ వెంకటప్పరెడ్డిని ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసింది. కానీ బహిరంగంగా జగన్ జిందాబాద్ అంటున్న ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రసాద్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. చట్టానికి విరుద్ధంగా కేవలం జగన్ రెడ్డి కళ్ళలో ఆనందం చూడడానికి విద్యార్థులతో ప్రసాద్ రెడ్డి ఎన్నికల సర్వేలు చేయిస్తున్నాడు. ఇలాంటి తప్పుడు పనులు చేస్తున్న వీసీ ప్రసాద్ రెడ్డిని కూడా వెంటనే సస్పెండ్ చేయాలని వర్ల డిమాండ్ చేశారు.

**ఎన్నికలపై కనీస అవగాహన లేని అధికారులు**

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున పోటీ చేస్తున్న బొండా ఉమామహేశ్వరరావుకు సింగ్‌నగర్‌లో, తూర్పు నియోజకవర్గంలో కూడా ఇళ్లు ఉన్నాయి. పోటీ చేస్తున్న నియోజకవర్గంలోని ఇంట్లో కాకుండా పక్క నియోజకవర్గంలోని ఇంట్లో రాత్రుళ్లు నిద్రిస్తున్నాడని, అతని, కుటుంబసభ్యుల ఓట్ల ను తొలగించాలని కొంతమంది తెలివి తక్కువ ఎన్నికల అధికారులు చెబుతున్నారు. సొంత నియోజకవర్గంలో కాకుండా వేరే నియోజకవ ర్గంలో రాత్రుళ్లు నిద్రిస్తేనే ఓట్లు తొలగించా లంటే ఐదేళ్లుగా పులివెందుల వదిలేసి తాడేపల్లిలోనే నిద్రిస్తున్న జగన్ రెడ్డి, అతని భార్య భారతీ రెడ్డి ఓట్లు ఎక్కడ ఉండాలి? తెలివి తక్కువ అధికారులు చెబుతున్న ప్రకారం జగన్ రెడ్డి కుటుంబం ఓట్లు కూడా పులివెందులలో తొలిగించాలి కదా! జగన్ రెడ్డి పులివెందుల నుంచి మంగళగిరి ఓటరుగా మారి మా లోకేష్ బాబుకు ఓటు వేయమని చెప్పండి. కొంచెం కూడా అవగాహన లేని అధికారులను పెట్టుకొని ఎన్నికలు ఎలా నిర్వహిస్తారోనన్న ఆందోళన మాలో ఉంది. ఎన్నికల నిబంధనలపై కనీసం అవగాహన లేని ఇలాంటి అధికారులను ఎన్నికల విధుల నుంచి తొలగించాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

**పెద్ద అధికారులపై చర్యలు శూన్యం: దేవినేని ఉమా**

పొన్నూరు నియోజకవర్గంలో వైకాపా తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి పాల్పడుతున్న అక్రమాలపై ఎప్పటికప్పుడు మా అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర ఎన్నికల అధికారులకు తెలియపరుస్తున్నారని దేవినేని ఉమామహేశ్వర రావు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా వైకాపా అభ్యర్థే పంపిణీ చేస్తున్నారు. ఇదేమిటని అడిగితే ప్రభుత్వ చెక్కులు కాదు మా సొంత డబ్బులు పంచుతు న్నామని తెలివి తక్కువ సమాధానాలు చెబుతున్నారు. ఇలాంటి అక్రమాలపై ఇప్పటికి ఎన్నో ఫిర్యాదులు ఇచ్చాం. కానీ వాటిపై ఇంతవరకు చర్యలు తీసుకున్నారో లేదో మాకు తెలియడం లేదు. కిందిస్థాయి అధికారులపై చర్యలు తీసుకున్న వివరాలు తప్ప, ఉన్నతస్థాయి అధికారులపై ఏమి చర్యలు తీసుకున్నారో మాకు సమాచారం అందడం లేదు. వీటన్నిటిపై మా ఫిర్యాదులను ఎన్నికల కమిషన్‌కు తెలియపరిచి, వాటిపై వివరణ కోరామని దేవినేని ఉమా తెలిపారు.

**ఇంకా జగన్ రెడ్డికి అనుకూలంగానే: జవహర్**

జగన్ రెడ్డి దళితులకు చేసిన అన్యాయం, దళితుల సంక్షేమం కోసం టీడీపీ అమలుచేసిన పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేయటంపై ప్రెస్‌క్లబ్‌లో దళితులు సమావేశం ఏర్పాటు చేసుకుంటే దానిని కూడా పోలీసులు అడ్డుకున్నారని కేఎస్ జవహర్ అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినా పోలీసులు ఎన్నికల కమిషన్ పరిధిలో ఉన్నారో లేక ఇంకా జగన్ రెడ్డి పరిధిలో ఉన్నారో మాకు అర్థం కావడం లేదు. అధికారం మారబోతుంది. ఇప్పటికైనా పోలీసులు తీరు మార్చుకోవాలి. అధికార పార్టీ సేవ కాకుండా ప్రజలకు సేవ చేయాలి. కాదు మేము ఇలానే ఉంటాం..దళితులను అడ్డుకుంటామని పోలీసులు వ్యవహరిస్తే సహించేది లేదని జవహర్ హెచ్చరించారు.

వీరితో పాటు ఎన్నికల కమిషన్ ను కలిసిన వారిలో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

చైతన్యరథం

## టూకీగా..

### వైసీపీకి పి.గన్నవరం ఎమ్మెల్యే చిట్టిబాబు రాజీనామా

కడప: అధికార వైసీపీకి మరో ఎమ్మెల్యే షాక్ ఇచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా పీ గన్నవరం ఎమ్మెల్యే చిట్టిబాబు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్సార్ జిల్లా ముద్దనూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల సమక్షంలో చిట్టిబాబు కాంగ్రెస్ లో చేరారు. వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేసిన వెంటనే చిట్టిబాబు పార్టీ మారడం విశేషం. పి.గన్నవరం నుంచి గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీచేసిన కొండేటి చిట్టిబాబు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తాజాగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అధికార పార్టీలో ఇమడలేక రాజీనామా చేసి బయటకొచ్చారు. ఆ వెంటనే షర్మిలను కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

### విశాఖలో ఫ్లెక్సీల కలకలం

**- అధికార పార్టీ అభ్యర్థికి 8 ప్రశ్నలు**

విశాఖ: నగరంలోని తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కలకలం సృష్టించాయి. ఎంవీపీ కాలనీలోని బస్ కాంప్లెక్స్ ఎదుట 8 ప్రశ్నలతో కూడిన ఫ్లెక్సీలు శనివారం దర్శనమిచ్చాయి. తూర్పు నియోజకవర్గంలో అధికార వైసీపీ అభ్యర్థిని ఉద్దేశించి ప్రశ్నలు సంధిస్తూ ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. విశాఖలోని సిరిపురంలో క్రిస్టియన్ భూములు కొట్టేసిందెవరు? స్థల వివాదాల్లో తలదూర్చి సొంత కుటుంబం కిడ్నాప్‌నకు కారణమైందెవరు? ఐపీఎస్ అధికారుల స్థలాలనూ కబ్జా చేసిందెవరు? వృద్ధుల కోసం ప్రభుత్వం కేటాయించిన ఆశ్రమ స్థలాలను కాజేసిందెరు.. అంటూ 8 ప్రశ్నలు సంధించారు.

### టోకెన్ చూపించి రూ. 2000 తీసుకో

**- ప్రలోభాల్లో వైసీపీ కొత్తదారులు**

విశాఖపట్నం: ప్రలోభాల్లో వైసీపీ నేతలు కొత్త దారులు వెదుకుతున్నారు. ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చేవారితోపాటు ఇంటింటికీ వెళ్లి టోకెన్‌లు పంపిణీ చేయిస్తున్నారు. వాటిని తాము సూచించిన చోట ఇస్తే 1000 రూపాయల నగదు తెచ్చుకోవచ్చునని చెబుతున్నారు. విశాఖ తూర్పు నియోజకర్గంలో ఇంటింటి ప్రచారం పేరుతో డబ్బులిచ్చి మహిళలు, పురుషులను సమీకరిస్తున్నారు. ప్రచారంలో పాల్గొంటున్న వారికి గతంలో మాదిరిగా అక్కడికక్కడే నగదు, మద్యం అందజేయడం లేదు.

ప్రత్యేకంగా ఒకరిని నియమించుకుని ప్రచారానికి వచ్చినవారి పేర్లను నమోదు చేయిస్తున్నారు. అనంతరం వారికి చిన్నపాటి చీటీలపై వైసీపీ ఎన్నికల గుర్తు ఫ్యాన్, సీఎం జగన్ ఫొటోలు ముద్రించి అందజేస్తున్నారు. వాటిని తాము సూచించిన చోటకు తీసుకువెళితే అక్కడున్న వ్యక్తి వాటిని తీసుకుని రూ.1,000 ఇస్తారని చెబుతున్నారు. అలాగే సందిట్లో సడేమియా అన్నట్లు కొన్ని ఎంపిక చేసుకున్న ప్రాంతాల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు టోకెన్లు జారీచేస్తున్నారు. వార్డులో తాము సూచించిన వ్యక్తి వద్దకు వెళ్లి ఆ టోకెన్ అందజేస్తే రూ.2,000 ఇస్తారని చెబుతున్నారు. పోలింగ్‌కు నెల రోజులు ముందు మామూలుగానే ఈ మొత్తాన్ని ఇస్తున్నామని, పోలింగ్ తేదీ దగ్గరలో మరోసారి వచ్చి డబ్బులు ఇస్తామని ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారు.

# రాష్ట్రానికి పట్టిన శని జగన్

- **జగన్ దోపిడీతో గ్రామాలు ఛిన్నాభిన్నం**
- **వైసీపీ సర్పంచ్‌ల్లోనే తీవ్ర వ్యతిరేకత**
- **జగన్ రెడ్డి ఒక క్యాన్సర్ గడ్డ**
- **టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు విమర్శలు**



అమరావతి(చైతన్యరథం): మీ బిడ్డ మీ బిడ్డ అంటున్న జగన్ రెడ్డి ఏపీకి పట్టిన క్యాన్సర్ గడ్డ అని ఏ ఒక్కరి బిడ్డ కాదని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రానికి పట్టిన శని జగన్ అన్నారు. జగన్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. గ్రామాల అభివృద్ధికి జగన్ రెడ్డి చేసిందేమీ లేదన్నారు. గ్రామాలను అభివృద్ధి చేకపోగా 13 వేల కోట్ల రూపాయల పంచాయతీ నిధులు దారి మళ్లించడం దారుణమన్నారు. జగన్ దోపిడీలతో గ్రామాల్లో ప్రజల జీవితాలు అస్తవ్యస్తంగా మారాయన్నారు. జగన్ చర్యలతో పంచాయతీల్లో చిన్నపనులకూ నిధులు లేక సర్పంచ్‌లు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. జగన్ రెడ్డి పాలనలో గ్రామాలు చీకట్లలో మగ్గుతున్నాయన్నారు. వైసీపీ చర్యలపై ఆ పార్టీ సర్పంచ్‌లు కూడా తీవ్ర అసహనం, ఆగ్రహంతో ఉన్నారన్నారు.

**రంగుల పేరుతో వేలకోట్లు వృథా**

టీడీపీ హయాంలో నిర్మించిన భవనాలకు వేల కోట్ల రూపాయలతో వైసీపీ రంగులు పులమడం దారుణని మాణిక్యరావు అన్నారు. గ్రామాల అభివృద్ధిని పట్టించుకోకుండా రంగుల కోసం డబ్బులు వృథా చేయడాన్ని తప్పు బట్టారు. గ్రామాల్లో మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా జగన్ రెడ్డి మరుగుదొడ్ల నిర్మాణాన్ని గాలికొదిలేశారన్నారు. మరుగుదొడ్ల పేరిట బడిపిల్లల వద్ద జగన్ దోచుకున్నారన్నారు. సంక్షేమం పేరుతో దోపిడీకి తెరలేపి పంచాయతీల నిధులను పక్కదారి పట్టించి కొల్లగొట్టారన్నారు.

***విధ్వంసక జగన్ రెడ్డి***

అభివృద్ధి చేయడం చేతగాని జగన్ రెడ్డి.. గ్రామాల్లో అభివృద్ధిని గాలికొదిలేసి విధ్వంస పాలనకు తెరలేపారన్నారు. గ్రామాలను వల్లకాడు చేశారన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులను రూ. 40 వేల కోట్లు కొల్లగొట్టారన్నారు. జగన్ కు పరిపాలన చేతకాదని ఎద్దేవా చేశారు. ప్రజావేదిక కూల్చినట్లు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా..గ్రామాల్లో అభివృద్ధిని నిట్టనిలువునా పాతిపెట్టారన్నారు. జగన్ నిర్మించే వ్యక్తి కాదని విధ్వంసం చేసే వ్యక్తి అన్నారు. మూడు రాజధానుల పేరుతో ఉన్న రాజధానిని ధ్వంసం చేశారన్నారు. రాజధాని పనులు ఆగిపోవడంతో అక్కడ నిర్మాణాల కోసం తెచ్చిన ఇనుము, కంకర, ఇతర సామగ్రిని వైసీపీ దొంగలు దోచుకున్నారని విమర్శించారు. గ్రామాల అభివృద్ధిని మరిచిన విధ్వంసక జగన్ రెడ్డికి గ్రామీణ ప్రజలే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇంకుడు గుంతలు, వాటర్ ప్లాంట్ లు, ఫామ్ పాండ్‌లను జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. లోకేష్ హయాంలో నిర్మించిన రోడ్లకు సైడ్ డ్రైన్ లను కూడా నిర్మించలేకపోయారన్నారు.

**టీడీపీ హయాంలోనే అభివృద్ధి**

చంద్రబాబు హయాంలో లోకేష్ మంత్రిగా ఉన్న సమయంలో గ్రామాల్లో అభివృద్ధి పెద్ద ఎత్తున జరిగిందన్నారు. యువతకు ఉద్యోగాల కోసం భారీగా పరిశ్రమలు తెచ్చారన్నారు. రైతులకు నీరు అందించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పరుగులు పెట్టించారన్నారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. బడి పిల్లల భవిష్యత్ కోసం కృషి చేశారన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ఆలోచించే నాయకులనే జనం ఎన్నుకోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కే జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మాణిక్యరావు పిలుపు ఇచ్చారు.

# జగన్ అసమర్ధత వల్లే ఇంటర్ ఫలితాల్లో వెనుకంజ

- **ఉత్తీర్ణత శాతం తగ్గుదలకు ప్రభుత్వ అవినీతి, కమీషన్ల కక్కుర్తే కారణం**
- **కమీషన్ల కోసం విద్యార్థుల జీవితాలతో ఆటలు**
- **జగన్ నిర్వాకంతో 7 లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరం**
- **టీడీపీ నాయకుడు నాదెండ్ల బ్రహ్మం విమర్శలు**



అమరావతి(చైతన్యరథం): కమీషన్ల కోసం సైకో సీఎం జగన్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ విద్యార్థుల జీవితాలతో ఆటలాడారని.. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ రెడ్డి అసమర్థత వల్ల ఇంటర్‌లో విద్యార్థుల ఉత్తీర్ణత 62 శాతానికి దిగజారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు భారీగా ఫెయిల్ అవ్వడానికి సైకో రెడ్డి విధానాలే కారణమన్నారు. కళాశాలల్లో మౌలిక సదుపాయాలను పట్టించుకోకుండా, మధ్యాహ్న భోజనం లేకుండా చేసి విద్యార్థులను ఇబ్బంది పెట్టారన్నారు. ట్యాబ్ ల మీద, బైజూస్ కు నిధులు ఇచ్చేందుకు జగన్‌కు ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్ పై లేదన్నారు. జగన్ కమీషన్ల కక్కుర్తి విద్యార్థుల జీవితాన్ని రోడ్డున పడేసిందన్నారు. దేశంలోనే అత్యధిక విద్యార్థులు ఫెయిల్ అయిన రాష్ట్రంగా ఏపీ నిలిచిందన్నారు.

**విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించారు**

కళాశాలలకు గంజాయి, డ్రగ్స్, కొకైన్లను సరఫరా చేయించి విద్యార్థులను మత్తులో ముంచారన్నారని జగన్‌పై బ్రహం మండిపడ్డారు. కాలేజీల్లో పాఠ్య పుస్తకాలు కంటే గంజాయి ఎక్కువగా దొరుకుతోందన్నారు. జగన్ రెడ్డి సభలకు విద్యార్థులను తరలించి.. చదువును దూరం చేసి విద్యార్థులు ఫెయిల్ అవ్వడానికి కారణం అయ్యారన్నారు. జగన్ రెడ్డి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం వలనే ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత మరింత పడిపోయిందన్నారు. దీనికి జగనే బాధ్యత వహించాలన్నారు. విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించడమంటే రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించడమేనని బ్రహ్మం అన్నారు.

**7 లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరం**

ఐదేళ్ల వైసీపీ పాలనలో 7 లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరం అయ్యారని బ్రహ్మం చౌదరి మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో అధ్యాపకులను ఏర్పాటు చేయకపోగా.. మౌలిక సదుపాయాలు కల్పించకుండా.. పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి పేద విద్యార్థులపై చిత్తశుద్ధి లేదన్నారు. ప్రజా వేదిక విధ్వంసం కంటే విద్యావ్యవస్థను రెండింతలు విధ్వంసం చేశారన్నారు. ఎన్నికలకు ముందు అందరికీ అమ్మఒడి అని చెప్పి తరువాత ఇంటికి ఒక్కరికే ఇవ్వడం సిగ్గుచేటన్నారు.

నాడు కేంద్రం ఇచ్చిన ర్యాంకుల్లో చంద్రబాబు హయాంలో ఏపీ విద్యావ్యవస్థ 3వ స్థానంలో ఉంటే... నేడు 19వ స్థానానికి పడిపోయిందన్నారు. జగన్ పాలనలో ఏయూ ర్యాంక్ 29 నుండి 76వ స్థానానికి చేరిందన్నారు. చంద్రబాబు హయాంలో పదో తరగతిలో 92.06 శాతం ఉత్తీర్ణత ఉంటే... వైసీపీ పాలనలో విద్యార్థుల ఉత్తీర్ణత దారుణంగా 62 శాతానికి పడిపోయిందన్నారు. అయినా ఇంటర్ ఫలితాలపై సాక్షి టీవీ, సాక్షి పేపర్లు మసిపూసి మారేడుకాయ చేయడం సిగ్గుచేటని బ్రహ్మం దుయ్యబట్టారు.

**విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలి**

విద్యార్థుల భవిషత్‌పై విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలని బ్రహ్మం విజ్ఞప్తి చేశారు. జగన్ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని.. జగన్ చేసిన విధ్వంసాన్ని గమనించాలని తల్లిదండ్రులను విజ్ఞప్తి చేశారు. టీడీపీ హయాంలోనే విద్యాభివృద్ధికి చంద్రబాబు విశేష కృషి చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పతకం కింద ఏడాదికి రూ. 15 వేల నగదు ఇస్తామని తెలిపారు. విద్యావ్యవస్థ బాగుపడాలంటే చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు తీసుకువచ్చే విద్యారంగ సంస్కరణలతోనే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

**అందుకే అర్ధరాత్రి ఫలితాలు**

అర్ధరాత్రి గ్రూప్1 పరీక్షల ఫలితాలు విడుదల చేయడంపై బ్రహ్మం మండిపడ్డారు. ఏపీపీఎస్సీని వైసీపీ ఎస్టేట్ గా మార్చారన్నారు. వైసీపీ జెండా మోసిన కార్యకర్తలను ఏపీపీఎస్సీ మెంబర్లగా నియమించిన జగన్ పోస్టులను వైసీపీ అనుంగులకు అమ్ముకున్నారని ఆరోపించారు. దీనిపై కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ చేపట్టి.. వైసీపీ అక్రమాలకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.

**పారిపోయిన పరిశ్రమలు**

సైకో జగన్ రెడ్డి అధికారం చేపట్టాక ఏపీకి పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు కూడా పారిపోయాయని బ్రహ్మం చౌదరి తెలిపారు. ఉద్యోగాలను కల్పించడం చేతగాని ఈ దద్దమ్మ ప్రభుత్వం. ఉన్న పరిశ్రమలను కూడా తరిమి కొట్టిందన్నారు. పరిశ్రమలు లేకపోవడంతో పనుల కోసం యువత పక్కరాష్ట్రాలకు వెళ్లే దుస్థితి ఏర్పడిందన్నారు.

**ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా లేదు**

ఎన్నికల ముందు నిరుద్యోగుకు లక్షల ఉద్యోగాలు ఇస్తావని జగన్ సన్నాయి నొక్కులు నొక్కి అధికారం వచ్చాక నిరుద్యోగులను మోసం చేశాడని బ్రహ్మం చౌదరి మండిపడ్డారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన పాపాన పోలేదన్నారు. మెగా డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులను జగన్ సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందన్నారు. మోసాల ఈ వైసీపీ ప్రభుత్వానికి యువత త్వరలోనే తగిన బుద్ధి చెబుతారన్నారు.

చైతన్యరథం

# జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

## మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు - టెక్కలిలో ఎన్నికల ప్రచారం... పార్టీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు



టెక్కలి (చైతన్యరథం) : అసమర్థ జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. అన్ని వర్గాల జీవితాలతో ఆడుకున్న జగన్ ఏలుబడిలో బాగుపడిరది ఐదుగురు రెడ్లు మాత్రమేనన్నారు. జగన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే బాగుపడ్డారని, రాష్ట్ర ప్రజల బతుకును మాత్రం విధ్వంసానికి గురి చేశాడని జగన్‌పై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం, మలగాం, గొలుగువానిపేట పంచాయతీలలో అచ్చెన్నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సంక్షేమం కావాలా? సంక్షోభం కావాలా? విధ్వంసం కావాలా? వికాశం కావాలా? ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. జగన్ దెబ్బకు ఎక్కువ బలైపోయింది దళితులేనని అన్నారు. నా ఎస్సీలంటూనే దళితులను ఊచకోత కోశాడన్నారు. రూ.25 వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులు మళ్లించాడు. మాస్క్ పెట్టుకోలేదని విక్రమ్‌ను, మాస్కులు అడిగాడని వైద్యుడిని చంపేశారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్యచేసి డోర్ డెలివరీ ఇచ్చిన ఎమ్మెల్సీని పక్కన తిప్పుకుంటున్నాడు. ఎస్సీల అభ్యున్నతికి తెదేపా ప్రవేశపెట్టిన 27 పథకాలనూ నిర్దాక్షిణ్యంగా రద్దు చేశాడు. విదేశీ విద్యా పథకాన్ని ప్రవేశపెడితే.. దానికి అంబేద్కర్ పేరు తీసేసి జగన్ పేరు తగిలించుకున్నాడు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లనూ నిర్లక్ష్యం చేసిన దళిత ద్రోహి జగన్‌కు ఏ దళితుడైనా ఓటేస్తారా? అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. ఐదేళ్లుగా ప్యాలెస్ దాటి బయటకు రాని జగన్, ఇప్పుడు ఎన్నికల సభలకు వస్తూ విధ్వంసాన్నే సృష్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనతో విసిగి వేసారిన ప్రజలు

### గళ్ళ మాధవి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు

### గుంటూరు పశ్చిమలో ఉధృతంగా ఎన్నికల ప్రచారం



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుండి నియంతృత్వ పోకడలతో ప్రజలను బానిసలుగా చూసిన జగన్‌రెడ్డికి, ప్రజలు ఓటు అనే బ్రహ్మాస్త్రం ప్రయోగించి దుష్టపాలనను అంతం చేయబోతున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళ మాధవి తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో గళ్ళ మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి గళ్ళ మాధవి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి మోసాలకు ఎవరకు అతీతులు కారని, ప్రజల నుండి కుటుంబ సభ్యుల వరకు అందరిని నట్టేట ముంచిన వ్యక్తి జగన్‌రెడ్డి అని మాధవి దుయ్యబట్టారు. సంచార జాతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం జగన్‌రెడ్డి మోసం చేశారని, జగన్‌రెడ్డి సంచార జాతులకు ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పి ఇవ్వలేదన్నారు. టీడీపీ హాయాంలో ఏర్పాటు చేసిన సంచార జాతుల కార్పొరేషన్‌ను జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.

**బీసీలకు పెద్దపీట వేసింది టీడీపీనే**

బీసీలకు పెద్దపీట వేసింది టీడీపీ అని గళ్ళా మాధవి తెలిపారు. శనివారం 39వ డివిజన్ నేతాజీ నగర్‌లో వద్ద నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. 2019 ఎన్నికల్లో బీసీలకు అనేక హామీలు ఇచ్చిన జగన్... ఇప్పటి వరకు వాటిని అమలు చేయలేదన్నారు. పదవుల నుంచి పథకాల వరకు అన్నింటిలోనూ బీసీలకు అన్యాయం చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచి బీసీల జీవితాలు ఛిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. చంద్రన్న ఇచ్చిన రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతంకి కుదించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారని మండిపడ్డారు. బీసీలకు చెందిన 8 వేల ఎకరాల అసైన్డ భూముల్ని బలవంతంగా లాక్కున్నారని మాధవి ధ్వజమెత్తారు. 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటుచేసి ఒక్క పైసా కూడా ఇవ్వకపోవడం వంటివి బీసీల పట్ల జగన్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో చాటిచెబుతున్నాయని మాధవి పేర్కొన్నారు.



వినుకొండ పట్టణం,బొల్లాపల్లి మండలం,మూగచింతలపాలెం గ్రామం నుండి వైసీపీ నుంచి 30 కుటుంబాలు టీడీపీలోకి చేరారు. వీరందరినీ వినుకొండ నియోజకవర్గ టిడిపి - జనసేన - బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీ.వి ఆంజనేయులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# మోసానికి, వంచనకు బ్రాండ్ అంబాసిడర్ సీఎం జగన్

### ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో 60 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

చిలకలూరిపేట (చైతన్యరథం): మేమంతా సిద్ధం సభల్లో మంచికి అండగా నిలవాలని చిలక పలుకులు పలుకుతూ మోసానికి, వంచనకు అతడొక బ్రాండ్ అంబాసిడర్ అన్న నిజాన్ని దాచిపెట్టాలన్న సీఎం జగన్ ప్రయత్నాలు చూస్తుంటే జాలేస్తోందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. ప్రజలే తన స్టార్ క్యాంపెయనర్లు అంటున్న జగన్‌కు ఆ ప్రజలే కీలెరిగి వాతలు పెట్టే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. పనిలో పనిగా వైకాపా తమ ఎన్నికల గుర్తును ఫ్యాన్ నుంచి గొడ్డలికి మార్చుకుంటే మేలనీ ఎద్దేవా చేశారు ప్రత్తిపాటి. శనివారం చిలకలూరిపేటలోని పలు వార్డులకు చెందిన వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరారు. తెదేపా నాయకులు రత్నారెడ్డి ఆధ్వర్యంలో 28, 29 వార్డులకు చెందిన ఆషిక్, సుభానితో పాటు 50 కుటుంబాలు, షేక్ ఫారూఖ్ ఆధ్వర్యంలో 27వ వార్డుకు చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నాయి. వార్డుల్లో ప్రచారం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన వైకాపా నిజమైన స్టార్ క్యాంపెయినర్లు జగన్ చేసిన మోసాలు,



పెరిగిన ధరలు, దుర్భరంగా మారిన ప్రజ ల జీవితాలే అన్నారు. ఏ రైతును అడిగినా, ఏ నిరుద్యోగిని కదిపినా, ఏ పేద, మధ్యతరగతి మహిళతో మాట్లాడినా ఈ ప్రభుత్వ నిర్వాకాలను ఏకరవు పెడతారన్నారు ప్రత్తిపాటి.

# కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

### పార్టీ నాయకులకు సూచించిన మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్



కురుపాం (చైతన్యరథం): కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ సూచించారు. శనివారం మన్యం జిల్లా అరకు పార్లమెంట్ పరిధిలోని కురుపాం నియోజకవర్గంలో రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేశ్ చంద్రదేవ్ అధ్యక్షతన జరిగిన టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో సైకో పోవాలి సైకిల్ రావాలి, రౌడీ రాజ్యం పోయి రామరాజ్యం రావాలి అని అన్నారు. నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా తొయిక జగదీశ్వరిని, పార్లమెంట్ కూటమి అభ్యర్థిగా కొత్త పల్లి గీతను గెలిపించాలని కోరారు. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని, అందరినీ కలుపుకు వెళ్లి ప్రత్యర్థులను తరిమి కొట్టేందుకు సిద్ధం గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి లక్ష్మణరావు, జనసేన కన్వీనర్ మల్లేష్, ఎంపీపీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్. రాఘువేంద్ర రెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరికలు



మంత్రాలయం (చైతన్యరథం): పెద్దకడూరు మండలం తారపురం గ్రామంలోని 15 కుటుంబాల కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారిలో బజారి, రామకృష్ణ, మోహన్, వీరేష్, తిరుమల, చంద్ర, శాంతన్న, ఆనంద్, గిడ్డయ్య, లక్ష్మన్న పెద్దకడుబుర్ మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రాలయం ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రాఘువేంద్ర రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తారపురంకి చేసిన అభివృద్ధి ఏమిలేదని రాఘువేంద్ర రెడ్డి అన్నారు. అనంతరం వారిని టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తారపురం గ్రామ నాయకులు, వైస్ ప్రెసిడెంట్ నరసింహులు, అంజినీరెడ్డి, హనుమంతు, రఘు, హనుమంతు రెడ్డి, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# కూటమితోనే సంక్షేమం

### బొబ్బిలిలో బేబినాయన ఎన్నికల ప్రచారం



బొబ్బిలి (చైతన్యరథం): కూటమి అధికారంలోకి రాగానే సంక్షేమాన్ని అమలు చేస్తామని బొబ్బిలి నియోజకవర్గ కూటమి అభ్యర్థి బేబినాయన తెలిపారు. శనివారం పాతబొబ్బిలిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరిగి సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ప్రసాద్ నగర్ కాలనీలో సిమెంటు మిశ్రమాన్ని కలిపి కూలీలకు అందజేశారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్ ఛార్జ్ గిరడ అప్పలస్వామి, పాలూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై గుంతలు పూడ్చలేని వ్యక్తి.. 3 రాజధానులెలా కడతారు ?

## చుక్కనీళ్లివ్వకుండా రైతులకు నమ్మకం ద్రోహం చేస్తున్న జగన్ - టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

అమరావతి (చైతన్యరథం): బటన్ నొక్కాం...! భవిష్యత్‌ను మారుస్తాం..! ప్రతి సంక్షేమ పథకం నిధుల విడుదలలోనూ జగన్ చెప్పే మాటలివే..! అంటూ ఏపీ జలవనరుల శాఖ మంత్రి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు జగన్మోహన్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బటన్ నొక్కి భవిష్యత్ మారుస్తున్నామంటూ ఇదే తరహాలో పూర్తి కానీ ప్రాజెక్టు నుంచి.... రాయలసీమ లోగిళ్లకు కృష్ణమ్మను తరలించామంటూ.... బటన్ నొక్కి హంగామా చేశారు చివరకు చుక్కనీళ్లివ్వకుండా రైతులకు నమ్మకం ద్రోహం చేశారని మండిపడ్డారు. ఐదేళ్లలో జగన్ తన నిర్లక్ష్యానికి కీలక హంద్రీనీవాను ఓ విఫల ప్రాజెక్టుగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేసారు. రెండేళ్లలో హంద్రీనీవా పూర్తి చేస్తానన్న నాటి మాటలు ఏమయ్యాయి జగన్ రెడ్డి? అని ప్రశ్నించారు. చంద్రబాబా నాయుడు గారి హయంలో చేసిన పనులు తప్ప ఐదేళ్లలో చేసింది శూన్యమన్నారు. రాయలసీమలో లక్షలాది ఎకరాలకు నీరందించే ప్రాజెక్టును నాశనం చేశారని, అరకొర కేటాయింపులూ ఖర్చు పెట్టలేదని విమర్శించారు. టీడీపీ హయాంలో హెచ్ ఎన్ఎన్ఎస్ (HNNS) ద్వారా చివరి ప్రాంతాలకు నీళ్లు ఇస్తే.. వైసీపీ వచ్చాక గ్రహణం పట్టించారన్నారు. సినిమా సెట్టింగులతో.. అద్దె



గేట్ల డ్రామాతో నవ్వుల పాలయ్యారని ఎద్దేవా చేసారు. కమిషన్ల కక్కుర్తి, సొంత ఖజానా నింపుకొని రాయలసీమను ఎడారి చేసిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ఎన్ని మొట్టికాయలు వేయాలి? అన్నారు. అస్తవ్యస్త విధానాలతో జగన్ రెడ్డి రైతుల జీవితాలను దుర్భరం చేశాడన్నారు. చంద్రబాబుపై కక్షతో 11లక్షల ఎకరాలకు నీరందించే పట్టిసీమను నిర్వీర్యం చేశాడన్నారు. పోలవరం ప్రాజెక్టును నాశనం చేశాడన్నారు. విపత్తుల సమయంలో సైతం రైతులను పరామర్శించే తీరిక లేకుండా పోయిందని, సాగునీరు ఇచ్చే దిక్కులేదని మండిపడ్డారు. పండించిన పంట కొనే నాథుడు లేడన్నారు. ఐదేళ్ల పాలనలో వ్యవసాయ రంగాన్ని నాశనం చేసిన జగన్ రైతు ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతాడన్నారు. 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి జగన్ రెడ్డి దళితులను నిలువునా ముంచాడన్నారు. 25వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని ఆగ్రహం వ్యక్తం చేసారు. దళితుడ్ని చంపి డోర్ డెలివరీ చేశారని ఆవేదన వ్యక్తం చేసారు. నాలుగేళ్లు అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని అటకెక్కించారని ఆరోపించారు. అంబేద్కర్ పేరు తీసి తన పేరు పెట్టుకోవడం నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. దళితుల నెత్తిన భస్మాసుర హస్తం పెట్టిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. పేదలను మోసం చేసేందుకు పట్టాల పేరుతో ఎన్నికల డ్రామాకు తెరలేపారన్నారు. వైయస్ జగన్ ప్రాపకం కోసం కొంతమంది అధికారుల అత్యుత్సాహం ప్రదర్శించి, సెంటుపట్టా పేరుతో వైసీపీ నేతల జేబులు నింపారన్నారు. రెండేళ్లుగా పంపిణీ అటకెక్కించి దగా చేశారని మండిపడ్డారు. పాతపథకం పేరుతో నేడు వంకర ఎత్తుగడలు వేస్తున్నారన్నారు. తప్పు చేసిన వారు తగిన మూల్యం చెల్లిస్తారని, తక్షణమే పక్షపాత అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

# ప్రజా సమస్యలకు పరిష్కారం టీడీపీతోనే

## - పొన్నూరులో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఎన్నికల ప్రచారం



పొన్నూరు (చైతన్యరథం): టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ వ్యాఖ్యానించారు. శనివారం నియోజకవర్గంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భాగంగా పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. అనంతరం ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... టీడీపీ పాలనలో ప్రజలకు ఎటువంటి సమస్యలు లేవని, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని, టీడీపీ కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్నికలకు సిద్ధం అని జగన్ తన సభల్లో అంటున్నారు..కానీ ఓటమి భయంతో పూర్తిగా సందిగ్ధంలో ఉన్నాడు..జగన్ టికెట్లు ఇస్తామన్నా పోటీకి అభ్యర్థులు దొరకడం లేదు.. జగన్ బటన్ నొక్కడం వల్లే 9సార్లు విద్యుత్‌ఛార్జీలు పెరిగాయి.. జాబ్ కేలండర్‌కు జగన్ ఎందుకు బటన్ నొక్కలేదో సమాధానం చెప్పాలి.. మద్య నిషేధం.. సీపీఎస్ రద్దు హామీలకు బటన్ ఎందుకు నొక్కలేదో చెప్పాలి.. వచ్చే ఎన్నికల్లో ఓటుతో ప్రజలు నొక్కే బటన్‌తో జగన్‌రెడ్డి ఇంటికెళ్లడం ఖాయమని ధూళిపాళ్ళ నరేంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ వడ్రాణం మార్కండేయులు బాబు తదితరులు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం, సిరిగిరిపాడు గ్రామంలో వెల్దుర్తి మండల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధారు నాయక్‌లు పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# గంజాయి కేరాఫ్ గుంటూరు

## డ్రగ్స్ హబ్‌గా నగరాన్ని మార్చేసిన వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా - తెలుగుయువత నేతల మండిపాటు



గుంటూరు (చైతన్యరథం) గంజాయి, డ్రగ్స్‌కు గుంటూరు నగరాన్ని అధికారపార్టీ నేతలు కేరాఫ్ అడ్రస్‌గా మార్చేశారని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా కనుసన్నల్లో ఈ డ్రగ్స్ దందా కొనసాగుతోందని ఆరోపించారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే నగరంలో నేడు విచ్చలవిడిగా గంజాయి, మత్తుపదార్థాలు దొరుకుతు న్నాయని అన్నారు. కొంతమంది అధికారులు సైతం ఇటువంటి చర్యలను సమర్థించడం దుర్మార్గమన్నారు. ఈ మేరకు శనివారం తెలుగుయువత నేతలు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ముస్తఫాకు పదేళ్ళపాటు ప్రజలు అవకాశం కల్పిస్తే... నేడు నగరంలో గంజాయి, డ్రగ్స్ ను విచ్చలవిడిగా సరఫరా చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నారని అన్నారు. ప్రతి పదిమంది విద్యార్థుల్లో 5 మంది గంజాయికి మత్తు పదార్థాలకు బానిసలుగా మారిపోయారని, డ్రగ్స్‌కు బానిసలుగా మారిన వారు అసాంఘిక శక్తులుగా చలామణీ అవుతున్నారని అన్నారు. పోలీసులు సైతం మత్తుపదార్థాలు అరికట్టలేకపోతున్నారంటే వారి వెనుక ఎవరి అండదండలు ఉన్నాయో నిగ్గ తేల్చాలని అన్నారు. ఒక్క గంజాయే కాదు... హెరాయిన్, కొకైన్ వంటి భయంకరమైన మత్తు పదార్థాలు ఏపీలో పట్టుబటడం విచారకరమన్నారు. గంజాయి డీలర్లు, స్మగ్లర్లు ఎవరో గుర్తించి నార్కోటిక్ కేసులు పెట్టి నగర బహిష్కరణ చేయాలని లేకుంటే ప్రజలే ఓటు రూపంలో తగిన బుద్ధి చెబుతారని సాయికృష్ణ హెచ్చరించారు.

గుంటూరు తూర్పు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు షేక్ అఫ్రోజ్, మస్తాన్ రావత్‌లు మాట్లాడుతూ... అన్నపూర్ణగా పేరు గడించిన ఏపీ నేడు గంజాయి సరఫరాకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని అన్నారు. రోజుకు వేల టన్నులలో గంజాయి సరఫరా అవుతుంటే కేవలం 1,775 కేసులు మాత్రమే నమోద య్యాయి అంటేనే గంజాయి మాఫియాకి వైసీపీ పెద్దలు ఏ విధంగా సహకరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చునన్నారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఏపీలో ఉండటం బాధకారమన్నారు. టీడీపీ కూటమి అధికారం లోకి వచ్చిన వెంటనే ఈ వ్యవహారంపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మీ శిలాఫలకాలు కూలుతున్నాయి.. మీ ప్రభుత్వమూ కూలుతుంది

**- వెంకటాంపల్లి రిజర్వాయర్ ఏమైంది ప్రకాష్ రెడ్డి**

**- పచ్చి అబద్ధాలతో జనాన్ని మోసం చేశావ్.. ఫలితం అనుభవిస్తావ్**

**- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత**

రాప్తాడు (చైతన్యరథం): ప్రాజెక్టులు నిర్మిస్తామంటూ వైసీపీ ప్రభుత్వంలో వేసిన శిలాఫలకాలు కూలిపోతున్నాయని.. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం కూడా కూలిపోతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె చెన్నేకొత్తపల్లి మండలం, వెంకటాంపల్లి, ఒంటికొండ, చిన్న మొగలై పల్లి, పెద్ద మొగలై పల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాలకు వచ్చిన సునీతమ్మకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇంటింటికీ వెళ్లడంతో పాటు రోడ్ షో కూడా నిర్వహించారు. టీడీపీ హయాంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే ఈ ఐదేళ్లలో వైసీపీ ఏం చేసిందో చెప్పాలన్నారు. పేరూరు ప్రాజెక్టుకు నీరందించేందుకు నేను రివందల కోట్లు నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభిస్తే.. ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక దానిని పూర్తిగా మార్చేశారన్నారు. రిజర్వాయర్లను మార్చేసి.. జగన్ తో ఆర్భాటంగా శంకుస్థాపన కూడా చేయించారన్నారు.



కానీ ఇప్పటి వరకు ఎక్కడా తట్టెడు మట్టి కూడా తీలేదన్నారు. పైగా రైతులకు పరిహారం ఇచ్చిన పరిస్థితి కూడా లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే.. కచ్చితంగా ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే వారమన్నారు. మరోవైపు ప్రకాష్ రెడ్డి వచ్చాక గ్రామాల్లో రోడ్ల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. చెన్నేకొత్తపల్లి నుంచి వయా వెంకటంపల్లి, ఒంటికొండ, ఓబుళంపల్లి మీదుగా ధర్మవరం-పుట్టపర్తి లింక్ రోడ్డు వరకు ఉన్న సింగల్ రోడ్డును తవ్వి ఇప్పటివరకు వేయలేదన్నారు. ఐదేళ్ల పాటు ప్రజలకు అబద్ధాలు చెబుతూ.. దోపిడీలు, భూకబ్జాలు, సెటిల్మెంట్లతో కాలం గడిపారన్నారు. ఇలా మోసం చేసిన ఎమ్మెల్యేకి మీరే తగిన బుద్ధి చెప్పాలని సునీత పిలుపునిచ్చారు.

### మీ వాళ్లకు కూడా ద్రోహం చేస్తారా

మీ పై నమ్మకంతో మీ వెంట నడిచిన కార్యకర్తలు, నాయకులకు కూడా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు ద్రోహం చేశారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలోని వి.కే.నగర్, బసవతారకం నగర్ కు చెందిన 15కుటుంబాల వైకాపా నాయకులు టీడీపీలో చేరారు. పరిటాల సునీత తన క్యాంప్ కార్యాలయంలో వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ దశాబ్దాలుగా కాంగ్రెస్, వైసీపీలో ఉన్న నాయకులు కూడా మీ పార్టీని వీడుతున్నారంటే మీరు ఎంత బాధపెట్టారో అర్థమవుతోందన్నారు. అందుకే మీకు వచ్చే ఎన్నికల్లో శాశ్వతంగా రాజకీయ సమాధి ఉంటుందన్నారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.. శాషావలి, ప్రదీప్ వలి, సుదర్శన్.ఎల్, అరుణ్, భాస్కర్, సాయి, బబ్లు, మారుతి, యాసిన్, మధుసూదన్, ఇందిరా, సురేంద్ర, భాను, మహబూబ్, నిఖిల్ తదితరులు ఉన్నారు.

# ఇంటూరికి ఇటుకబట్టీ వ్యాపారుల మద్దతు

- ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపిస్తామని వెల్లడి



కందుకూరు (చైతన్యరథం): నియోజకవర్గ టీడీపీ నేత ఇంటూరి నాగేశ్వరరావుకు ఇటుకబట్టీ వ్యాపారులు తమ మద్దతు తెలియజేశారు. హైదరాబాద్‌లో స్థిరపడ్డ కందుకూరు నియోజకవర్గానికి చెందిన ఇటుక బట్టీల వ్యాపారులు శనివారం నాగేశ్వరరావుతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. హైదరాబాద్‌లోని దుండిగల్ ప్రాంతానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించి, తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వలేటివారిపాలెం మండలంలోని వలేటివారిపాలెం, కూనిపాలెం, రామచంద్రాపురం, పోకూరు శాఖవరం, కలవళ్లతో పాటు లింగసముద్రం మండలం తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి చెందిన పలువురు ముఖ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... మన రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల కోసం చంద్రబాబునాయుడి అవసరం ఎంతో ఉందని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, దోచుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన సాగుతోందన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో శాంతి నెలకొల్పి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకే ఎన్డీయేతో పొత్తుపెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గన్నవరంలో వైసీపీకి భారీ షాక్

- టీడీపీలోకి భారీగా వలసలు



గన్నవరం (చైతన్యరథం): వైసీపీకి షాక్‌ల మీద షాక్ లు తగులుతున్నాయి. అనునిత్యం వైసీపీ నుంచి పలువురు నాయకులు కార్యకర్తలు టీడీపీలో చేరుతుండటంతో ఆ పార్టీ దీలా పడిపోయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కృష్ణా జిల్లాలోకి ప్రవేశిస్తున్న సమయంలోనే టీడీపీలో భారీ చేరికలు ఉండడం విశేషం. స్థానిక ఎస్వీఆర్ కళ్యాణ మండపంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున టీడీపీలో చేరారు. వీరికి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గన్నవరం నుంచి గెలిచి టీడీపీ జెండా ఎగరవేస్తామన్నారు. తాను వైసీపీలో ఉండగా తనతో పాటు కలిసి పనిచేసి, తనతోపాటు ఇప్పుడు టీడీపీలో చేరి మద్దతు తెలుపుతూ వెంట వస్తున్న కార్యకర్తలకు నాయకులకు రుణపడి ఉంటానన్నారు. చంద్రబాబు నాయుడుని అన్యాయంగా అరెస్టు చేసారని వైసీపీ శ్రేణుల్లో కూడా చాలామంది భావిస్తున్నారని, దీని ప్రభావం రాబోయే ఎన్నికల్లో తప్పనిసరిగా కనబడుతుందని జోస్యం చెప్పారు. తాను వైసీపీలో ఉండగా కష్టపడి 300 వందల ఓట్లు దగ్గరికి తీసుకొచ్చి ఓడిపోయానని జగన్ అధికారంలో రాగా తాను పవర్ లేకుండా పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. గన్నవరం నియోజకవర్గంలో వైసీపీ నాయకులకి ఎవరికి అధికారాలు లేవని పేర్కొన్నారు. వైసీపీ నుంచి టీడీపీలో ఈ నియోజకవర్గంలో ఇన్ని చేరికలు ఉంటాయని తాను ఊహించలేదన్నారు. గన్నవరం నియోజకవర్గానికి పూర్వ వైభవం తీసుకు వస్తానని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కుటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## నాసిరకం మద్యానికి జనం బలి..

# ఐదేళ్లలో 30వేల మంది మృత్యువాత

### మద్యం నిషేధం హామీ శూన్యం: ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా ఆరోపణ



మదనపల్లె చైతన్యరథం: జగన్ సర్కార్ తీసుకొచ్చిన నాసిరకం మద్యానికి జనం బలవుతున్నారని.. ఈ ఐదేళ్లలో సుమారు 30వేల మంది మృత్యువాతపడ్డారని కూటమి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా ఆరోపించారు. శనివారం స్థానిక సుభాష్ రోడ్డులోని నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో సంపూర్ణ మద్యం నిషేధానికి చర్యలు తీసుకుంటామని 2019 ఎన్నికల్లో సీఎం జగన్ హామీ ఇచ్చారన్నారు. అయితే ఆ హామీని అమలు చేయకపోగా నాసిరకం మద్యాన్ని తీసుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఈ మద్యం సేవించి 30వేల మంది మృత్యువాత పడ్డారని వాపోయారు. సంపూర్ణ మద్యం నిషేధం హామీ..శూన్యంగా మిగిలిపోయిందని మండిపడ్డారు. మరో 35 లక్షల మంది కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో నాణ్యమైన మద్యం దొరక్కపోవడంతో కర్ణాటకకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అక్కడి నుంచి తిరిగొస్తూ..దారిలో రోడ్డుప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనంటూ స్పష్టం చేశారు. మద్యం దందాతో జగన్ ప్రభుత్వం రూ.కోట్లు దండుకుందని విమర్శించారు. వాణిజ్య వ్యాపార సముదాయాల్లో ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే ద్వారా ఖాతాకు నగదు జమ చేస్తుంటే.. మద్యం షాపుల్లో మాత్రం నగదు తీసుకోవడంలో మతలబు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. మద్యంలో వచ్చిన నగదును ఎన్నికల్లో ఖర్చు చేసి..గద్దెనెక్కే యోచనలో జగన్ సర్కార్ ఉందని పేర్కొన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని..వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా వలంటీర్లకు డబ్బు ఎరవేసి ఓట్లు లాగేందుకు..పావులు కదుపుతున్నారని ఆరోపించారు. అయితే ఎన్నికల్లో వలంటీర్లు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్నారు. డబ్బుకు ఆశపడి ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పనిసరిగా వచ్చేది టీడీపేనంటూ..రిజైన్ చేసిన వలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ఏ మస్తాన్, సిద్ధప్ప, సంఘం హరి, శ్రీనివాసులు, ముంబై దుర్గా, నాగూర్ వలీ, షంషీర్, పూలకుంట్ల హరిబాబు, జీవీ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్య నిషేధం హామీ ఏమైంది జగన్ రెడ్డీ?

- నిషేధించాకే ఓటు అడుగుతానన్నావ్..
ఏ మొహం పెట్టుకుని ఓట్లడుగుతున్నావ్?
- మద్యం పేరుతో అప్పులు చేసి,
కల్తీ మద్యంతో ప్రాణాలు తీసిన
జగన్ రెడ్డిని తరిమికొడదాం



పామర్రు (చైతన్యరథం): మద్య నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతానని గత ఎన్నికల సమయంలో చెప్పిన జగన్ రెడ్డి ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ప్రజల్లోకి వచ్చి ఓట్లు అడుగుతున్నావని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా నిలదీశారు. ఈ మేరకు పామర్రు పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మద్య నిషేధం హామీని నిషేధించి, మద్యం ఆదాయాన్ని 15 ఏళ్లకు తాకట్టు పెట్టి రూ.42 వేలకోట్లు అప్పులు తెచ్చారు. కల్తీ మద్యాన్ని, జే-బ్రాండ్ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దుతూ ఐదేళ్లలో రూ.లక్ష కోట్లకు పైగా జేబులో వేసుకున్నాడు. జగన్ రెడ్డి ధన దాహానికి దాదాపు 50 వేల మంది ప్రాణాలు తీసి, వారి భార్యల మాంగళ్యాలు తెంచాడు. ఇలాంటి నీచుడిని మరోసారి నమ్మాలా అని ప్రశ్నించారు. మద్య నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతామని గతంలో ప్రచారం చేసిన వైసీపీ నేతల్ని మహిళలు గడపగడపనా నిలదీయాలి. చిన్న పాన్ షాపుల్లో, ఫుట్ పాత్ వ్యాపారస్తులు కూడా డిజిటల్ పేమెంట్స్ చేస్తుంటే, మద్యం షాపుల్లో మాత్రం ఎక్కడా డిజిటల్ పేమెంట్స్ ఎందుకు జరగడం లేదో ప్రజలు ఆలోచించాలన్నారు. గతంలో దేశమంతా దొరికే బ్రాండ్లు దొరికేవి. ఇప్పుడు ఏది అమ్మితే అదే తాగాలనే దుస్థితి నెలకొంది. పైగా, కరోనా సమయంలో ప్రజలంతా ఇళ్లకే పరిమితమైతే.. టీచర్లను కాపలాపెట్టి మరీ మద్యం షాపులు తెరిపించారు. ఇదేనా మద్య నిషేధం జగన్ రెడ్డీ? మరోవైపు గంజాయి, డ్రగ్స్ కి రాష్ట్రాన్ని కేరాఫ్ అడ్రస్ గా మార్చారు. దేశంలో ఏ మూలన గంజాయి పట్టుబడ్డా దాని మూలాలు ఏపీలోనే కనిపిస్తున్నాయి. పొరుగు రాష్ట్రాల నుండి పోలీసులు వచ్చి ఏపీలో గంజాయి స్మగ్లర్లని పట్టుకుంటున్నారు. మొన్నటికి మొన్న. విశాఖకు బ్రెజిల్ నుండి ఏకంగా 25 వేల కిలోల డ్రగ్స్ వచ్చాయంటే జగన్ రెడ్డి మాఫియా ఎలా విస్తరించిందో అర్థం చేసుకోవాలి. ప్రజల ప్రాణాలు ఎలా పోయినా, తన ఖజానా నింపుకోవడమే ముఖ్యం అనేలా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు. రాష్ట్రంలోని యువతను నాశనం చేసి, వారి సామ్రాజ్యాన్ని వస్తరించుకోవాలని ప్రయత్నిస్తున్న మాఫియా రాజ్ జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టాలని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు.

# కూటమికి అధికారం... వైసీపీకి గుణపాఠం

- ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు టీడీపీ - జనసేన - బీజేపీ కూటమికి అధికారం ఇచ్చి వైసీపీకి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని రాజమహేంద్రవరం సిటీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 5వ డివిజన్‌లో టీడీపీ నగర కమిటీ అధ్యక్షులురెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో స్థానిక టీడీపీ నాయకులు బర్ల గిరిజ, సిరిగినేటి విద్యాసాగర్, ధర్మ, ఆనంద్, తాడేపల్లి ఫణీంద్ర, సాయి దీపక్, ప్రశాంత్ బాబు తదితరుల ఆధ్వర్యంలో రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థిని దగ్గుబాటి పురంధేశ్వరి తనయుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ నిరంకుశ పాలనతో విసిగిపోయిన ప్రజలు వైసీపీను ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు సంతోషంగా జీవించాలన్నా త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు. రాజమండ్రి అభివృద్ధికి టీడీపీ వేసిన అభివృద్ధి పునాదులపైనే వైసీపీ సుందరీకరణ చేస్తోందన్నారు. ఆ సుందరీకరణ పనులు కూడా చాలా లోపభూయిష్టంగా జరిగాయన్నారు. క్రీడాకారులకు ఆడుకునేందుకు అవకాశం లేకుండా మైదానాల్లో నిర్మాణాలు చేపట్టడం మంచిదికాదన్నారు. నగరంలో దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది ప్రజలు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల బారినపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆయా విషయాలను దృష్టిలో పెట్టుకునే తాము అందరికీ మెచ్చే మ్యానిఫెస్టో రూపొందించామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఆరోగ్య రాజమండ్రి కోసం కృషి చేస్తామన్నారు. క్రీడా కారుల కోసం మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్ నిర్మాణం చేస్తామన్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక దళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. యువతకు ఉపాధి కోసం స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇవన్నీ జరగాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలుపించి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బడ్డిగ రాధా, అధిక సంఖ్యలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కావాలి

## రాజంపేటలో ఎన్డీయే కూటమి అభ్యర్థుల ఆత్మీయ సమావేశం



రాజంపేట (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలుపే లక్ష్యం కావాలని, ఆదిశగా పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజక వర్గాలు, గ్రామాల్లో మూడు పార్టీల శ్రేణులు విస్తృతప్రచారం చేపట్టాలని, వైసీపీ అరాచక పాలనను ప్రజలకు వివరించి వారిని చైతన్య వంతుల్ని చేయాలని రాంజంపేట ఎన్డీయే కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రైల్వేకోడూరులోని విజయ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన ఆత్మీ సమావేశంలో ఎన్డీయే కూటమి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల వేళ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈనెల రోజుల పాటు ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండి... అధికార పార్టీ అరాచకాలను అడ్డుకోవాలన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. వచ్చ ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి యార్లగడ్డ మొదటి ప్రాధాన్యత

*- గడపగడపకు ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో వెల్లడించిన యార్లగడ్డ సతీష్*



గన్నవరం (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం - జనసేన - బి.జె.పి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గెలుపును కాంక్షిస్తూ ఆయన సోదరులు యార్లగడ్డ సతీష్ సతీసమేతంగా ఈరోజు మల్లవల్లి గ్రామ పరిధిలోని కొత్త మల్లవల్లి ప్రాంతంలో గడపగడపకు ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్తమల్లవల్లి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి రాబోయే ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వంలో ప్రజలకు అందజేయనున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా యార్లగడ్డ వెంకట్రావు రూపొందించిన ప్రణాళికను ప్రజలకు తెలుపుతూ, సైకిల్ గుర్తుకు ఓటు వేసి యార్లగడ్డ వెంకట్రావును అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ సతీష్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రగతితోనే రాష్ట్రం అభివృద్ధి వేగవంతమవుతుందని, యువతకు ఉపాది దొరుకుతుందని ఇటువంటి కీలకమైన రంగాన్ని వైసీపీ ప్రభుత్వ పెద్దలు నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సింగిల్ విండో విధానం - 2015, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ ను దేశంలో నెం.1 స్థానంలో ఉంచారని కొనియాడారు. యార్లగడ్డ వెంకట్రావు మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ ను అభివృద్ధి చేయాలని కట్టుబడి ఉన్నారని, ఇటీవల గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి యార్లగడ్డ ప్రకటించిన సూపర్ సిక్స్ లో మల్లవల్లికి స్థానం కల్పించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎన్డీయే కూటమి తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా గన్నవరం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న యార్లగడ్డ వెంకట్రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అరాచక పాలనను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి

*- పిలుపునిచ్చిన నంద్యాల వరదరాజుల రెడ్డి*



(ప్రొద్దుటూరు): రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనను తరిమికొట్టడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని నియోజకవర్గ టీడీపీ నేత నంద్యాల వరదరాజుల రెడ్డి కోరారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రొద్దుటూరులోని 7వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింట వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వరదరాజులు రెడ్డి మాట్లాడుతూ... ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ సర్వనాశనం అయ్యాయని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతుందన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అరాచకాల్ని ప్రశ్నించినవారిపై దాడులకు తెగబడుతూ రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చేశారని మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధి కోసమే టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయని, మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, మున్సిపల్ కౌన్సిలర్లు వైయస్ మహమ్మద్ గౌస్, వంగనూరు మురళీధరరెడ్డి, జంబాపురం రామాంజనేయులు, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, దేవగుడి గోపాల్‌రెడ్డి, జనసేన నాయకులు పత్తి శివకళ్యాణ్ జిలాన్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# రాక్షస పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలి

**- వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులదే విజయం : బికె. పార్థసారథి**



ధర్మవరం (చైతన్యరథం): రానున్న ఎన్నికల్లో టీడీపీ మిత్రపక్షాల అభ్యర్థుల గెలుపునకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని హిందూపురం పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి బికె. పార్థసారథి కోరారు. శనివారం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం దాడితోట గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను తెలియజేస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు, కమలం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో రాక్షస జగన్ పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు, రాష్ట్రాభివృద్ధికే కలిసి పోటీ చేయాలని మూడు పార్టీలు నిర్ణయించాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని బికె.పార్థసారధి మండిపడ్డారు. దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలకు ఇలాంటి దుర్మార్గమైన పాలన నుంచి విముక్తి కల్పించేందుకే ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎన్డీయే కూటమి అభ్యర్థి సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బొండా ఉమాను గెలిపించుకుందాం.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

**- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో టీడీపీ నేతల ఎన్నికల ప్రచారం**



విజయవాడ (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమికి ఓటేసి బొండా ఉమామహేశ్వరరావును గెలిపించుకుందాం... నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ కోరారు. శనివారం విజయవాడలోని 64వ డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన... ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో బొండా ఉమాను గెలిపించుకుందామని, టీడీపీ కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాయి బ్రాహ్మణ అధ్యక్షులు సురవరపు నాగరాజు, 64వ డివిజన్ ఇన్‌ఛార్జ్ పలగాని శివ, సీనియర్ నాయకులు ఇందుర్తి లక్ష్మీనారాయణ, కంకణాల బాబు, నాగయ్య, ఆలీ, ఇప్పిలి నాగమణి, పలగాని సాయి, పుణ్యవతి, అర్చన, సీనియర్ నాయకులు గొర్లె కోటేశ్వరావు, కోరాడ రమణగారు రాజారావు, ప్రసాద్, జనసేన నాయకులు మౌలాలి, విజయ్, తెలుగు యువత నాయకులు కంది శీను, సగేష్ గౌడ్, మైనార్టీ నాయకులు రహీం, భాష తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి టీడీపీలోకి వలసల జోరు

**- ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో చేరికలు**



కనిగిరి (చైతన్యరథం): టీడీపీకి ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి సైతం నియోజకవర్గంలో పెద్దఎత్తున మద్దతు లభిస్తోంది. నియోజకవర్గంలోని పామురు మండలం తిరగలదిన్నెకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు శనివారం ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన పలువురు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఉగ్రనరసింహారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ప్రస్తుత వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఎన్డీయే కూటమి అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి మండిపడ్డారు. ఈసారి వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమేనని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే సమస్యలన్నీ పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రజలు

**టీడీపీ కూటమి గెలవడం ఖాయం : కొలుసు పార్థసారథి**



నూజివీడు (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని టీడీపీ నేత కొలుసు పార్థసారధి పిలుపునిచ్చారు. శనివారం నూజివీడు మండలం పడమట దిగవల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నేతలు పార్థసారథి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రాష్ట్రాభివృద్ధిని ప్రజలు కోరుకుంటున్నారని, కాబట్టే వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం అయ్యారని అన్నారు. చంద్రబాబు సమర్థత వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని,యువతకు ఉపాధి,ఉద్యోగాలు రాష్ట్రంలోని కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యలమంచిలి నాగేంద్రప్రసాద్,మాజీ సర్పంచ్ ముప్ప రమణి, పోలూరి తిరుపతిరావు, తుమ్మలపల్లి శ్రీనివాస రావు, రజక సంఘం నాయకులు, కొనకళ్ళ అప్పారావు, గౌడ సంఘం నాయకులు రేమల్లే శ్రీధర్, కే.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.